# నిజం చెప్తాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 03-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:168 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కేంద్రం ఎన్ఈపీకి తెలంగాణ చెక్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేకంగా నూతన విద్యా విధానాన్ని రూపొందించేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ అంశంపై తటస్థ వైఖరితో ఉన్న రాష్ట్ర సర్కార్, తాజాగా సొంత పాలసీ రూపకల్పన కోసం ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.






## కేసీఆర్, హరీశ్ రావులకు
# ఊరటనిచ్చిన హైకోర్టు

- కాళేశ్వరం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు
- కేసీఆర్, హరీశ్ పిటిషన్లపై విచారణ అక్టోబర్ 7కి వాయిదా
- అప్పటి వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్02,(నిజం చెప్తాం)
కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నిరోధించాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.విచారణ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకల కేసును దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు, జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికకు ఎలాంటి సంబంధం ఉండదని కూడా ఏజీ స్పష్టం చేశారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ పిటిషన్‌పై లోతైన విచారణ జరపాల్సి ఉందని అభిప్రాయపడింది.వెకేషన్ అనంతరం దీనిపై విచారణ చేపడతామని పేర్కొంటూ, తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## భారత్‌పై ప్రపంచానికి
# విశ్వాసం పెరిగింది

**భవిష్యత్తులో మన నినాదం 'డిజైన్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా'**

- భారత్‌లో తయారైన చిప్ ప్రపంచంలో పెను మార్పులు తెస్తుందన్న ప్రధాని
- సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యంగా అడుగుపెట్టినా మమ్మల్ని ఎవరూ ఆపలేరని వ్యాఖ్య
- 21వ శతాబ్దంలో సెమీకండక్టర్లే అసలైన శక్తి అని పేర్కొన్న మోదీ
- భారత్‌లో తయారైన అతి చిన్న చిప్.. ప్రపంచంలో అతిపెద్ద మార్పు తేవడం ఖాయం: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,సెప్టెంబర్02,(నిజం చెప్తాం)
భారత్‌లో తయారైన అతి చిన్న చిప్ ప్రపంచంలో అతిపెద్ద మార్పును తీసుకువచ్చే రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ రంగంలోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, ప్రస్తుతం భారతదేశ పురోగతిని ఎవరూ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'ఇండియా సెమీకాన్ 2025' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "భారత్‌లో తయారైన చిన్న చిప్ ప్రపంచ గతిని మార్చేస్తుంది. మనం ఈ రంగంలోకి ఆలస్యంగా వచ్చినా, ఇప్పుడు మమ్మల్ని ఎవరూ ఆపలేరు" అని అన్నారు. 20వ శతాబ్దపు ఆర్థిక వ్యవస్థను పెట్రోలియం నడిపిస్తే, 21వ శతాబ్దపు భవిష్యత్తును సెమీకండక్టర్లే నిర్దేశిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. "ఒకప్పుడు చమురు బావుల నుంచి ఎంత పెట్రోల్ తీశారన్న దానిపై ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉండేది. కానీ నేడు, ప్రపంచ అసలైన శక్తి ఒక చిన్న చిప్‌లో ఇమిడి ఉంది. పరిమాణంలో ఇది చిన్నదే అయినా, ప్రపంచ ప్రగతిని వేగవంతం చేసే సత్తా దీనికుంది" అని మోదీ అన్నారు.ఈ కార్యక్రమానికి 40 నుంచి 50 దేశాల ప్రతినిధులు హాజరుకావడమే భారతదేశ యువశక్తి, ఆవిష్కరణలపై ప్రపంచానికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు. "ప్రపంచం భారత్‌ను విశ్వసిస్తోంది. మనతో కలిసి సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించేందుకు సిద్ధంగా ఉంది" అని తెలిపారు.



## ఢిల్లీని ముంచెత్తిన
# యమున

- ఎడతెరిపిలేని వర్షాలతో ఉప్పొంగిన యమున
- ప్రమాదకర స్థాయిని దాటడంతో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వరదలు
- లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి చేరిన వరద నీరు
- ఢిల్లీ-గురుగ్రామ్ సరిహద్దులో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్02,(నిజం చెప్తాం)
దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు యమునా నది ఉగ్రరూపం దాల్చింది. ఈ ఉదయం నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోని అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో పాటు, ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయి జనజీవనం పూర్తిగా స్తంభించింది.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి
# కవిత సస్పెన్షన్



- కేసీఆర్ సంచలన నిర్ణయం
- కవితను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసిన బీఆర్ఎస్
- కవిత తీరు పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉందని పేర్కొన్న బీఆర్ఎస్
- మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌లపై కవిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం
- తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్02,(నిజం చెప్తాం) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రకటన విడుదల చేసింది. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌లపై కవిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శులు సోమా భరత్ కుమార్, టి. రవీందర్ రావు పేర్ల మీద ప్రకటన వెలువడింది.పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున పార్టీ అధిష్ఠానం ఈ విషయాలను తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు" అని బీఆర్ఎస్ తన ప్రకటనలో పేర్కొంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి
# హైకోర్టులో ఊరట

**వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ హైకోర్టు ఆదేశాలు**



హైదరాబాద్,సెప్టెంబర్02,(నిజం చెప్తాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి.



## తెలంగాణకు మరో
# భారీ పరిశ్రమ

- రివిలేషన్స్ బయోటెక్ ఆధ్వర్యంలో యూనిట్ నిర్మాణం
- ఏటా 20 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం
- 2027 ఆగస్టు నాటికి పూర్తి.. 700 మందికి ఉపాధి

న్యూఢిల్లీ,సెప్టెంబర్02,(నిజం చెప్తాం)
తెలంగాణ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రక్టో ఒలిగో శాకరాయిడ్స్ (ఎఫ్‌వోఎస్) తయారీ యూనిట్‌కు నిజామాబాద్ కేంద్రంగా మారింది. రివిలేషన్స్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ మెగా ఫుడ్ పార్క్‌లో ఈ భారీ పరిశ్రమ రూపుదిద్దుకుంటోంది.

## వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన
# వైఎస్ జగన్

**ఏపీ వ్యాప్తంగా వైఎస్ఆర్ కు నివాళులర్పిస్తున్న నేతలు, అభిమానులు**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, అభిమానులు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద పాల్గొని నివాళులర్పించారు.



## సూడాన్‌లో
# ఘోర విషాదం

- కొండచరియలు విరిగిపడి 1000 మందికి పైగా మృతి
- ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డ వైనం
- పూర్తిగా నేలమట్టమైన ఓ గ్రామం

సూడాన్‌లో ఓ పెను విషాదం చోటుచేసుకుంది. పశ్చిమ సూడాన్‌లోని మర్రా పర్వత ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో ఏకంగా వెయ్యి మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర దుర్ఘటనలో ఓ గ్రామం పూర్తిగా నేలమట్టం కాగా, ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు.

## కేసీఆర్‌కు ఏ పాపం తెలియదంటే
# నమ్మేదెవరు?

- కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింతపై బీజేపీ ఎంపీ డీకే అరుణ స్పందన
- ప్రాజెక్టు అవినీతిలో కేసీఆర్ కుటుంబం మొత్తానికీ భాగముందని ఆరోపణ



హైదరాబాద్,సెప్టెంబర్02,(నిజం చెప్తాం)
కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తన తండ్రి కేసీఆర్‌కు ఏ పాపం తెలియదంటూ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను ప్రజలు నమ్మబోరని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్ కుటుంబ సభ్యులందరికీ భాగం ఉందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించడంపై స్పందించిన ఆమె, కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు.డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ, "ఏ రాజకీయ లబ్ధి కోసం కవిత గారు ఆ డైలాగులు కొట్టారో అర్థం కావడం లేదు. కాళేశ్వరం డిజైన్ చేసింది నేనే అని కేసీఆరే స్వయంగా చెప్పారు. ఇప్పుడు కేసు విచారణకు వచ్చేసరికి ఆయనకు ఏ పాపం తెలియదంటే ప్రజలు ముక్కున వేలేసుకుంటారు తప్ప నమ్మరు" అని అన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు



**- కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య**

చింతపల్లి సెప్టెంబర్ 02 నిజం చెపుతాం. మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో మంగళవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కుర్మేడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బురి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు జరగడం జరిగింది.ఈ సందర్భంగా మహోన్నత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,మాజీ సర్పంచులు గౌని జంగయ్య,కుర్మేటి బజారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్, ఉపాధ్యక్షులు గజ్జ అనిల్ కాంగ్రెస్ నాయకులు ముద్దం శేఖర్,బుర్రి యాదయ్య,కుర్మేటి రామకృష్ణ,ఏకుల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**డిండి సెప్టెంబర్ 02, నిజంచెపుతాం:**

డిండి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారి లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులుబిఅపర భగీరథుడు %-% మహోన్నత నేత. కీ. శే. వై.యస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి డిండి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ,మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యములో ఘనముగా నిర్వహించడము జరిగింది ఈ సందర్భంగా డిండి మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి అపర భగీరథుడు %-% మహోన్నత నేత వై. యస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడము జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోలా వెంకటేష్, మండల మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, మండల నాయకులు అబ్దుల్ కలీమ్, బాధమోని శ్రీనివాస్ గౌడ్, షేఖ్ ఉమర్, మొహమ్మద్ ఖయ్యుమ్, షేఖ్ రహీం,నరేష్, అవుట మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, భూషిపాక బాలయ్య, కొప్పు ప్రవీణ్ యువజన కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్, మహమ్మద్ షబ్బీర్, శ్రీశైలం, నల్లగంతుల శివ, గడ్డ మీది కిట్టు, ముహమ్మద్ పసీన్, బుష్పక సాయిలు, మరియు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# పెండింగ్ లో ఉన్న ఫీజులు విడుదల చేసి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద విద్యార్థులతో భారీ ప్రదర్శన.**

**- ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 02: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజులు, పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని, తదితర డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద రాష్ట్ర వందల మంది విద్యార్థులతో బారి ప్రదర్శన ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ప్రభుత్వం మాదిరిగా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల ఫీజులపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికీ కనీసం చర్చ కూడా చేయడం లేదని అన్నారు. పెండింగ్ ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకపోవడంతో ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదని, వారికి ఉద్యోగాలు ఇతర కోర్సుల్లో ప్రవేశానికి పూర్తి ఫీజులను వసూళ్లు చేస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది గత 9నెలలుగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు,




గురుకులాలలో యూనిఫామ్స్, టెక్ట్స్ బుక్స్ ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వలేదు. సీజనల్ వ్యాధులు వచ్చి విద్యార్థులు వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేసి నిధులు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. అలాగే ఎస్ఎంఎస్ హాస్టల్స్ కి పక్క భవనాలను నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యలను అన్నింటిని పరిష్కరించని యెడల, విద్యార్థుల అందరితో భారీ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన పెద్దపల్లి డీసీపీ



రామగుండం సెప్టెంబర్ 2,(నిజం న్యూస్) గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా డీసీపీ వినాయక విగ్రహాలను దర్శించుకుని అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడుతూ.... నిమజ్జనం కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించా రు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు.ఈ సందర్భంగా.. నిర్వాహకులు డిసీపీ ని సన్మానించారు.

# బందరులో పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

మచిలీపట్నం,సెప్టెంబర్ 2, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి,సినీనటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.పార్టీ నాయకులు, కార్యకర్తల కేరింతల మధ్య పుట్టిన రోజు వేడుకలు కోలాహలంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ బందరు ఇంచార్జ్ బండి రామకృష్ణ కేక్ కట్ చేశారు.అలాగే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ సినినటుడిగానే కాకుండా,రాజకీయ వేత్తగా కూడా పవన్ కళ్యాణ్ ప్రజాభిమానాన్ని పొందారని అన్నారు.కూటమి ఏర్పాటులో పవన్ కళ్యాణ్ పాత్ర మరువలేమని గుర్తుచేశారు.కార్యకర్తలకు అండ దండలు ఇవ్వటంలో పవన్ కళ్యాణ్ పాత్ర అజరామమని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు




గెద్దం రాజు, వంపుగడవల చౌదరి,కొరియర్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి

రామగుండం సెప్టెంబర్ 2, (నిజం న్యూస్) గణేష్ శోభయాత్ర, నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలి:పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను పెద్దపల్లి డీసీపీ ఏ. కరుణాకర్ గోదావరిఖని1టౌన్ పోలీస్ స్టేషన్ ల విజిట్ లో భాగంగా.. సందర్శించారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి, పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు.నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు,ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను సీఐని ఎస్ ఐ లను ని అడిగి తెలుసుకున్నారు. డిసీపీ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పని తీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందిని అన్ని డ్యూటీ లు చేసే విధంగా చూడాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి,విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు.గణేష్ నవరాత్రుల



అనంతరం మండపల నిర్వాహకులతో మాట్లాడి,నిమజ్జనం రోజు పూజ కార్యక్రమం లు త్వరితగతికన పూర్తి చేసుకొని, విగ్రహాలు ను శోభయాత్ర నిమజ్జన ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో.. జరగాలని, సమస్యత్మక ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.నిమజ్జన ప్రాంతాలలో అన్ని రకాల భద్రత,రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో.. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,ఎస్ ఐ లు భూమేష్,రమేష్, అనూష ఉన్నారు.

# దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి

మచిలీపట్నం,సెప్టెంబర్ 2, నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ బందరు ఇంచార్జి అబ్దుల్ మతీన్ మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు అధికారంలోకి రావటానికి ప్రధాన కారకులు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.సుదీర్ఘ కాలం పాటు రాష్ట్రంలో పాద యాత్ర చేసి,ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత కొన్ని పథకాలను ప్రవేశ పెట్టారని గుర్తుచేశారు.అందులో ముఖ్యమైనది ఆరోగ్య శ్రీ అని చెప్పారు.అలాగే పేద విద్యార్థుల కోసం ఫీజ్ రీయింబర్స్ కూడా అమలు చేయడం జరిగిందని,వీటి ద్వారా లక్షల మంది విద్యార్థులు,ప్రజలు లబ్ధి పొందారని కొనియాడారు.రైతుల శ్రేయస్సుకోసం ఉచిత విద్యుత్ అమలు చేసిన ఘనత కూడా రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని




ప్రశంసించారు.ఎన్నటికీ మరువలేని మనిషి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కొడమంచలి చంద్రశేఖర్, ఫణి భూషణ్,చిలుకోటి ప్రసాద్, రజియా సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాథునికి కుంకుమార్చన

చందుర్తి సెప్టెంబర్ 2(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడి కి అర్చకులు రాజూరి సద్గుణాచారి వేదమంత్రోత్సారణలతో మంగళవారం 20 మంది ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం నిర్వహించే కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.. అనంతరం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# మాజీ సీఎం వైయస్ఆర్‌కు ఘన నివాళి

జడ్చర్ల సెప్టెంబర్ 2, (నిజం చెపుతాం) ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన నేత డాక్టర్ వైయస్ఆర్ డా. వైయస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నివాళి మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్మరణీయ నాయకుడైన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నేడు జడ్చర్ల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆచరణలో పెట్టిన సంక్షేమ పాలన ప్రజల జీవితాల్లో అమూల్యమైన మార్పులు తెచ్చింది. ఆయన సంకల్పమే నేడు మనకెంతో బలమిచ్చే మార్గదర్శకం. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఆయన చూపిన మార్గంలోనే మేము కొనసాగుతాము" అని తెలిపారు. రాష్ట్రంలో విద్య, వైద్యం అభివృద్ధి కోసం ఆనాడు రాజశేఖర రెడ్డి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే పపేర్కొన్నారు.



నివాళుల కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు , ఏఎంసి చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# :సప్తగిరి కాలనీ గణనాథునిదర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు..





రామగుండం సెప్టెంబర్ 2, (నిజం న్యూస్) పూజా కార్యక్రమాలలో.. పాల్గొన్న మహిళ భక్తులువినాయక నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని, గోదావరిఖని,సప్తగిరి కాలనీలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,గణనాథునికి ప్రత్యేక పూజలు,భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం,స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.కమిటీ ఆధ్వర్యంలో..వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో..అధిక సంఖ్యలో మహిళా భక్తులు, కమిటీ సభ్యులు,ప్రజలు, పాల్గొన్నారు.

# అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు .చర్లకోల్ల లక్ష్మారెడ్డి .

జడ్చర్ల సెప్టెంబర్2, (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, మహబూబ్ నగర్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుల చర్లకోల్ల లక్ష్మారెడ్డి , మున్సిపల్ పరిధి 23వ వార్డు కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్ ఇంటి దగ్గర ఉన్న గణేష్ మండపంలో గణపతి స్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రాసద కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం పాత బజార్ ఉరకుంట పోచమ్మ దేవాలయం దగ్గర ఉ న్న గణేష్ మండపం కి చేరుకుని అక్కడ అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారులి , ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ కౌన్సిలర్స్ చైతన్య హరి గౌడ్, లత , జెడ్పి వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య , మూడ డైరెక్టర్స్ శ్రీకాంత్ , శ్రీశైలం యాదవ్ ,,దేవ , ప్రణీల్ చందర్ , టైగర్ నరసింహ , కిరణ్ , 23 వ వార్డు సభ్యులు, పాత బజార్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కమీషన్ల కోసమే ఎమ్మెల్సీ కవిత రోడ్డెక్కింది



జడ్చర్ల సెప్టెంబర్ 2, (నిజం చెపుతాం)కమీషన్లు బయటపడతాయనే బీఆర్ఎస్ ధర్నా చేస్తోందికాళేశ్వరం అవినీతి కుటుంబ పంచాయితీగా మారిందిసీబీఐ పై బీఆర్ఎస్ నేతల తీరును ప్రజానీకం గమనిస్తోందిధర్నాలు చేయడం కాదు క్లీన్ చిట్ కోసం మోదీ వద్ద పైరవీలు చేసుకోండి బీఆర్ఎస్ నేతలతీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్ తనకు రావాల్సిన కమీషన్లు రాలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రోడ్డు ఎక్కుతుంటే, సీబీఐ ఎంక్వైరీ జరిగితే తమ నాయకుడు చేసిన తప్పులు బయటపడతాయని బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం అవినీతి పంచాయితీ ఇప్పుడు బీఆర్ఎస్ నేతల ఇంటి పంచాయితీగా మారిందని ఎద్దేవా చేసారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక టీఎంసీ సామర్థ్యం పెంచే పేరుతో ఉన్న నిధులన్నీ అక్కడికే తరలించేసారని, ఇది తప్పని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు అప్పుడే ధర్నా చేసి ఉంటే 32 వేల కోట్లతోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు.వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అనిరుధ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై జస్టిస్ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించారని ప్రస్తావించారు. అయితే జరిగిన అవినీతిని నిగ్గు తేల్చాలని సీబీఐ విచారణకు ఆదేశిస్తే తమ కమీషన్ల భాగోతం బయటపడుతుందని బీఆర్ఎస్ నేతలు సీబీఐ విచారణ వద్దంటూ ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఈ విషయాలను గురించి బాగా ఆలోచిస్తున్నారని చెప్పారు. కమీషన్ల కోసమే మేము ధర్నా చేస్తామనే రీతిలో బీఆర్ఎస్ నేతల తీరు ఉందని దుయ్యబట్టారు. ఈ కమీషన్ల కోసమే ఎమ్మెల్సీ కవిత ఈరోజున రోడ్డు మీదికి వచ్చిందని వ్యాఖ్యానించారు. కమీషన్లలో కవిత కు కూడా వాటాలివ్వాలని కూడా మీరు ధర్నాలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. ఇంటిలో ఆస్తి పంపకాలు సరిగా జరగకపోతే ఇంట్లోనే కొట్లాడుకుంటారని, అప్పటికీ వాటాలు సరిగా తేలకపోతే ఆ తర్వాత రోడ్డు మీదకు వస్తారని ప్రస్తుతం బీఆర్ఎస్ లో అలాంటి పరిస్థితే ఉందని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం అవినీతిలో కవితకు కూడా వాటా వచ్చి ఉంటే ఆమె బయటకు వచ్చి ఉండేది కాదని పేర్కొన్నారు. కాళేశ్వరంలో ఖచ్చితంగా తప్పు జరిందన్నారు. ఉమ్మడి పాలమూరు మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆరోజు పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు కాకుండా, కాళేశ్వరం కి ఒక టీఎంసీ పెంచారనీ, అప్పుడు మీరు ఎందుకు ధర్నా చేయలేదని ప్రశ్నించారు. ఆరోజున ధర్నా చేసి ఉంటే కాళేశ్వరానికి ఒక టీఎంసీ పెంచకుండా పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు కేవలం 32 వేల కోట్ల నిధులు ఇచ్చి ఉంటే ఈరోజు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయ్యేదనీ అభిప్రాయపడ్డారు. ఉదండాపూర్ బాధితులంతా రోడ్డు మీదకు వచ్చారని అప్పుడు ధర్నా ఎందుకు చేయలేదని నిలదీసారు. ఉదండాపూర్ నిర్వాసితులు ముఖ్యమంత్రిని కలవాలని వెళ్తుంటే వారిని అరెస్ట్ చేసారని అప్పుడు ఎందుకు ధర్నా చేయలేదని ఇప్పుడు కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ పెట్టారని ధర్నా చేయడం సిగ్గు చేటని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. సీబీఐ అనేది దేశంలోనే ప్రతిష్టాత్మకమైన దర్యాప్తు సంస్థ అని వారు విచారణ చేసి అవినీతి జరగకుంటే, అవినీతి జరగలేదని నివేదిక ఇస్తారని, అప్పుడు మేము తప్పు చేయలేదని బీఆర్ఎస్ నేతలు ప్రజల వద్దకు వెళ్లవచ్చునని చెప్పారు. కానీ కాళేశ్వరంలో అవినీతి జరిగింది కాబట్టే సీబీఐ విచారణే వద్దని వారు ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఉన్న ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను పట్టుకొని మోదీ వద్దకు వెళ్లి తమకు క్లీన్ చిట్ కోసం పైరవీలు చేసుకోండి తప్ప ఇలా రోడ్ల మీదికి వచ్చి కూర్చోవద్దని అనిరుధ్ రెడ్డి హితవు చెప్పారు. కాగా ఉమ్మడి రాష్ట్రం విడిపోయినా కూడా దివంగతనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను, ఆయన ప్రవేశ పెట్టిన పథకాలను ఇప్పటికీ ఇరు రాష్ట్రాల ప్రజలు గుర్తుంచుకున్నారని కితాబిచ్చారు. వైయస్సార్ కు ఆయన ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకలు



భద్రాచలం సెప్టెంబర్ 2(నిజం చెపుతాం న్యూస్) రాత్రి కొత్తగూడెం జిల్లా:ఎటపాక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.ఎటపాక మండలంలో చోడవరం గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ల సూచనల మేరకు చోడవరం గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎటపాక మండల నాయకులు అందరూ కలిసి విగ్రహం దగ్గర కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్, వైయస్సార్ అమర్ రహే అను నినాదాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైఎస్ఆర్సిపి ఎటపాక మండల నాయకుడు ఆకుల వెంకట రామారావు ( పెద్దోడు) మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలపాలిటీ పెన్నిధి పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, రైతులకు ఉచిత కరెంటు బ్యాంకర్ల ద్వారా ఉచిత రుణాలు అందించినటువంటి ఏకైక మహా వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,సంక్షేమం అనే పదానికి పూర్తి అర్థాన్ని తెలియజేయడమే కాకుండా పూర్తి సంక్షేమాన్ని అభివృద్ధిని అందజేసిన మహా నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని తెలిపారు. ఆయన పులివెందుల నుంచి పోటీ చేసి ఆరుసార్లు శాసనసభ సభ్యులుగా కడప నియోజకవర్గం నుంచి పోటీ చేసి నాలుగు సార్లు పార్లమెంటు సభ్యునిగా అడుగు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు , జడ్పిటిసి ఉబ్బా సుష్మిత, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, స్థానిక సర్పంచ్ పోడియం నాగమణి, కురినాల వెంకటేశ్వర్లు, దాసరి నరేష్,శీలం నాగేశ్వరరావు,బుద్ధ ఆదినారాయణ, బొర్రా రాంబాబు, ఎనమోలు రమేష్, ఘంటసాల రవి, గజ్జల శ్రీనివాస్, బత్తుల మహేష్, దేగల సురేష్,చల్లమని, మారాసు నాగేశ్వరరావు, కురుసం కృష్ణ తెల్లం శ్రీనివాసరావు కురుసం రాజశేఖర్, తెల్లం నవీన్ బాబు, సోయం రాంబాబు, మేడిపల్లి శ్రీను, సంపతి రామారావు, పేరాల మోహన్ మరియు వైఎస్ఆర్సిపి అభిమానులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

**పాలేరు, సెప్టెంబర్ 02 ( నిజం చెపుతాం న్యూస్)**

02.09.2025 నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, రాజశేఖర్ రెడ్డి మరణించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారు. ఆనాడు పాదయాత్ర చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని వారు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్య మంత్రి గా ఉన్న సమయంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వారు పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా లక్షలాది మంది కి ఊపిరి పోసిన మహానుబావుడని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత కరెంటు,పేద విద్యార్థుల కోసం పీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాలు అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారిదే అన్నారు. అంతే కాక రైతులకు రుణమాఫీ చేసి వారి కళ్ళలో ఆనందం నింపిన రాజశేఖర్ రెడ్డిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని వారు చెప్పారు. ఆయన చూపిన బాటలోనే అందరం నడవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమములో కాలింగి తిరపయ్య, మాజీ ఉపసర్పంచ్ తీగ రమణయ్య, సొసైటీ డైరెక్టర్ సురపల్లి రామారావు, మాజీ ఎంపీటీసీ పందిటి వెంకటేశ్వర్లు, మాజీ నెంబర్ ఎన్నబోయిన తిరుపతి వెంకయ్య, మాజీ నెంబరు కోసూరి రాములు, కోసూరి బసవయ్య, పతానపు లక్ష్మణు, గోగుల వెంకటేష్, పొన్నవెల్లి బాబు, వద్దే బోయిన నాగబాబు, ఎడపెల్లి బాబు, లక్క బ్రహ్మం, ఎస్కే బడే మియా, శీతల ఉపేందర్, ముద్రబోయిన నాగబ్రహ్మం, కోసూరి రాజబాబు, కాలింగి వెంకటి, ఆకం నాగేశ్వరరావు, లింగన్న బోయిన ఆదినారాయణ, ఎడపల్లి తిరపయ్య, కాలింగి సురేష్ తీగ వెంకటేశ్వర్లు, గోగుల శేషయ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 33 వ డివిజన్ లో చెత్త డంప్ యాడ్ లో..స్వచ్ఛ కార్యక్రమం చేపట్టిన, తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్



రామగుండం సెప్టెంబర్ 2, (నిజం న్యూస్) వర్షాకాలం సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా..చెత్త డంప్ యాడ్ స్వచ్ఛ కార్యక్రమం బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేసిన సింగరేణి అధికారులకు సిబ్బందికీ,సింగరేణి కుటుంబాల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసిన డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్. మంగళవారం రోజు జరిగిన కార్యక్రమంలో.. రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక 33 డివిజన్ లో సింగరేణి కార్మిక కుటుంబాలకు సంబంధించిన చిత్త డంప్ యాడ్ సముదాయంలో.. మురికి దోమలు ఈగలు విపరీతంగా పెరగడంతో,సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని,సమస్యను స్థానిక కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే, సానుకూలంగా స్పందించి సమస్యను సింగరేణి అధికారులకు తెలియజేసిన వెంటనే వారు స్పందించి వారి సిబ్బందితో ముందస్తు చర్యలో భాగంగా..చెత్త చెదారం లేకుండా స్వచ్ఛ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా..తాజా మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...డివిజన్ ప్రజా శ్రేయస్సు కోసం వారికి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడం, కోసం వారి సమస్యను చెత్త చెదారం పేరుకుపోయిందా నేను అదృష్టం తీసుకొచ్చిన వెంటనే రామగుండం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు,సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు తెలియజేసిన వెంటనే,వారి సిబ్బంది పంపించి స్వచ్ఛ కార్యక్రమం చేపట్టిన అనంతరం బ్లీచింగ్ పౌడర్ తో సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సహకరించినటువంటి రామగుండం ఎమ్మెల్యే కి,సింగరేణి అధికారులకు,వారి సిబ్బందికి సింగరేణి కుటుంబాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరణ

**- బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ సెప్టెంబర్ 2 :( నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ను జిల్లా ప్రెస్ క్లబ్ 33 మంది సభ్యులతోఏర్పాటు చేసిన స్టాఫ్ రిపోర్టర్ల బృందం కొత్తగూడెం తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్ను రేగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ సమాజం పట్ల అంకితభావం కలిగిన మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్, కార్యదర్శి ముత్యాల రాజేష్, సభ్యులు గోపి, గొనెల సతీష్ కుమార్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు

**- యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం మహేష్**


చింతపల్లి సెప్టెంబర్ 02 నిజం చెపుతాం. మండల పరిధిలోని ఉమ్మాపురం గ్రామంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం మహేష్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా మహోన్నత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేశగోని రవి,అల్వాల లోకేష్,గునిగంటి శివ,గునిగంటి చిన్న శివ,గోవరాజు పవన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న ఎస్సారెస్పీ కాలువలు..

**- పిచ్చి మొక్కలతో పెద్ద వృక్షాలతో దర్శనమిస్తున్న నీటి కాలువలు......**

**- నీరు రావటం లేదన్న నేపంతో అందిన కాడికి కలుపుకుంటున్న పిసినారి రైతులు.**

**- చిన్న చిన్న కారు రైతులకు ఉపయోగకరంగా ఉంటున్నాయని దురుద్దేశంతో కాలువలను సైతం ఆక్రమిస్తున్న బడా రైతులు.**



తిరుమలాయపాలెం ఆగస్టు 2 నిజం చెప్పుతం న్యూస్, తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం మండలానికి సరిహద్దు గ్రామాలలో ఎస్సారెస్పీ కాలువలను సైతం తమ భూములలో కలుపుకొని కాలువలు లేకుండా చేస్తున్న పలువురు రైతులు. ఎస్సారెస్పీ కాలువలో చెట్లు పిచ్చి మొక్కలు బాగా పెరగడంతో ఈ కాలువల ద్వారా రైతందానికి నీళ్లు అందటం లేదన్న నేపంతో తిరుమలాయపాలెం పిండిప్రోలు కొక్కిరేణి ఖమ్మం రూరల్ మండలం సీతారాంపురం గ్రామాలు తిరుమలాయపాలెం మండలం సరిహద్దు గ్రామాలు లో రైతులకు ఉపయోగపడే కాలువలలో చెట్లు దిట్టంగా పెరిగి నీరు ప్రవహించకుండా అడ్డంగా ఉన్నాయి .ఇదే అదును చూసుకొని రైతులు ఎట్లాగో కాలవల్ల నీళ్లు పారటం లేదని ఆ భూమిని కాలువలు పూడ్చేసి ఆ భూమిని తమ భూమిలో కలుపుకున్న వైనం దర్శనమిస్తుంది గత ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలని తపనతో ఆనాటి ప్రభుత్వాలు ఎస్సారెస్పీ నీళ్లను ఇప్పుడు అదే కాలువల ద్వారా పాలేరు రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ భక్త రామదాసు ద్వారా నీటిని రైతులకు పంట కాలువల ద్వారా అందిస్తుంది. కానీ ఆ కాలువలలో ఇప్పుడు ప్రస్తుతం మీరు ప్రవహించే పరిస్థితి లేదు . పిచ్చి మొక్కలు తట్టమైన చెట్లతో కాలువలు దర్శనమిస్తున్నాయి ఇదే అదనగా చూసుకొని రైతులు ఆ కాలువలను సైతం అక్రమించుకొని తమ భూములలో కలుపుకొని కాలువలు లేకుండా చేస్తున్నారు. ఇదంతా చోద్యం చేస్తున్న ఎస్సారెస్పీ ఇరిగేషన్ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూసేది లేదు కాలువల పరిస్థితిలో పట్టించుకునే పరిస్థితి అంతకన్నా లేదు . అసలు తిరుమలయపాలెం మండలంలో ఇరిగేషన్ అధికారులు ఉన్నారా లేరా ఉంటే కాలువల పరిస్థితి ఇలా ఎందుకు తయారవుతుంది. ఏకంగా ఒక రైతు కాలువకు గండిపెట్టి చింతపల్లి పరిధిలో కాలవలో ముందుకు పోకుండా భూమిని ఆక్రమించి కాలువ భూమిని ఆక్రమించుకున్నాడు ఇంత జరిగినా గాని తిరుమలయపాలెం ఇరిగేషన్ అధికారులు ఎస్సారెస్పీ అధికారులు కానీ ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు వర్షపు నీరుతో కాలువల ద్వారా పోవాల్సిన నీరు పోకుండా పక్కన రైతుల పొలాలలో చేరి పంటలను నష్టానికి గురిచేస్తుంది . కాలువ భూమిని ఆక్రమించుకున్న రైతులు మందలిచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వ అధికారులను అడిగే పరిస్థితి అంతకన్నా లేదు . ఈ పరిస్థితిపై ప్రభుత్వ అధికారులు ఇరిగేషన్ అధికారులు స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఇరిగేషన్ అధికారులు స్పందించకపోతే ఉన్న కాలువలకు కూడా రైతులు పెసరపెట్టే పరిస్థితి ఉన్నది . ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువలను ఆక్రమించిన రైతులపై చర్యలు తీసుకోవాలని కాలవలలో పెరిగిన దట్టమైన చెట్లను పిచ్చి మొక్కలను తొలగించే ప్రయత్నం చేయాలని ఇప్పుడు వర్షాలు పడుతున్నాయి కాబట్టి రైతులకు నీరు అవసరం లేకుండా చూ కానీ మరో రెండు నెలలు పోతే రైతులకు ఈ కాలువల ద్వారా నీరు చాలా అవసరం ఉంటుంది దానిని దృష్టిలో పెట్టుకొని అయినా ఇరిగేషన్ అధికారులు కాలువలకు మరమ్మతులు చేపించి రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుచున్నారు.

# బచ్చోడు తండా - గ్రామపంచాయతీకి ఎప్పుడూ తాళం







**- నిర్లక్ష్య కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 02 నిజం చెప్పుతా న్యూస్,,మండలంలోని బచ్చోడు తండా గ్రామంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. భారీ వర్షాల కారణంగా రోడ్లు చెరువులను తలపించేలా మారి, డ్రైనేజీలు పూర్తిగా మూసుకుపోవడంతో గ్రామం చెత్తలో మునిగిపోయింది. ప్రతిచోటా మురుగు పేరుకుపోవటం, దోమలు విపరీతంగా పెరిగిపోవటం గ్రామ ప్రజల జీవనానికి పెద్ద ముప్పుగా మారింది. గతేడాది డెంగ్యూ వైరస్ తీవ్రంగా వ్యాపించి గ్రామం వణికించగా, ఈ ఏడాది కూడా అదే పరిస్థితి పునరావృతం కానున్నదన్న భయం ప్రజల్లో నెలకొంది. గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎప్పుడూ తాళం వేసి ఉండటం, గ్రామ కార్యదర్శి ఎప్పుడూ కనిపించకపోవటం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. శుభ్రతా కార్యక్రమాలు నామమాత్రంగానే జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ఆటలాడుతున్న ఈ కార్యదర్శిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తండావాసులు గట్టిగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో శుభ్రత, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ప్రత్యేక చర్యలు లేకపోతే ప్రజల జీవన స్థాయి పూర్తిగా ప్రమాదంలో పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చాలి. ఉన్నత అధికారులు నిర్లక్ష్య కార్యదర్శి పై గట్టి చర్యలు తీసుకోవాలని ఘాటుగా హెచ్చరిస్తున్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ యువజన నాయకులు



పాలేరు, సెప్టెంబర్ 02 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నెలకొండపల్లి మండలం మోటాపురం గ్రామములో దేశ చరిత్రలోనే మొట్టమొదటిగా ఆరోగ్యశ్రీ,108, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాల రూపకర్త, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి "డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ యువజన నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక అవతార పురుషుడుగా జన్మించి, ఎందరో ప్రజల యొక్క హృదయాలలో మహోన్నతమైన స్థానాన్ని పొంది, గెలుచుకున్న ఈ దేశంలోనే ఎక్కడ, ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతివాడ వాడలలో, పల్లెలలో, పట్నాలలో, తాను ఈ లోకంలో లేకున్నా విగ్రహావిష్కరణ గావించి, ప్రతి ఒక్కరూ పూజిస్తున్న ఏకైక వ్యక్తి మన ప్రియతమ నాయకులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఇప్పటివరకు కూడా రెండు తెలుగు రాష్ట్రాల తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయించుకొని, వారు మన మధ్యలో భౌతికంగా లేకపోయినా ఆత్మీయుతంగా ప్రతి ఒక్కరు హృదయాల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి. వారికి మరోసారి మా హృదయపూర్వక ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల అంజనీ,బచ్చల కూరనాగరాజు,మోటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు,, లిఫ్ట్ ఛైర్మన్ చావా కృష్ణమూర్తి, మండల కాంగ్రెస్ నాయకులు రావెల్ల కృష్ణారావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూక్యా లక్ష్మణ్.బెల్లం కృష్ణమూర్తి,భాగం ప్రభాకరరావు, భాగం హనుమంత్ రావు, భూక్యా నెహ్రూ, భూక్యా హనుమంతు, భూక్యా మంగత, భూక్యా వీరు, మాలోత్ రంగ, సిపిఎం నాయకులు ఇంటూరి అశోక్, భూక్యా జ్యోతి, టీడీపీ నాయకులు భాగం మురళి, మరియు గ్రామ ప్రజలు అభిమానులు నాయకులు పసిపిల్లవాని నుండి పండు ముసలి అవ్వ తాత వరకు ప్రతి ఒక్కరూ పాల్గొని ఘన నివాళులర్పించారు.

**పాలేరు, సెప్టెంబర్ 02 నిజం చెపుతాం న్యూస్)**

02.09.2025 న నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం గ్రామంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని హాజరయ్యారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, రాజశేఖర్ రెడ్డి మరణించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారు. ఆనాడు పాదయాత్ర చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని వారు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వారు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా లక్షలాది మంది కి ఊపిరి పోసిన మహానుబావుడని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత కరెంటు, పేద విద్యార్థుల కోసం పీజు రీయింబర్స్ మెంట్ లాంటి పథకాలు అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారిదే అన్నారు. అంతే కాక రైతులకు రుణమాఫీ చేసి వారి కళ్ళలో ఆనందం నింపిన రాజశేఖర్ రెడ్డి ని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని వారు చెప్పారు. ఆయన చూపిన బాటలోనే అందరం నడవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమములో నేలకొండపల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మార్తి కోటి, మహిళా నాయకురాలు కణతాల లీలావతి, మార్తి వెంకటరామయ్య, గుండా శంబయ్య, సుంకర భూచక్రవర్తి, వెలిశాల నాగేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా, షేక్ లాల్ పాషా, షేక్ మహబూబ్ పాషా, షేక్ షాజహాన్, మార్తి శ్రీను, బచ్చలకూరి ప్రసాద్, బచ్చలకూరి నాగేశ్వరరావు, బచ్చలకూరి ప్రతాప్,షేక్ నజీర్,దామోదర వెంకన్న, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, వెలిశాల వెంకటరామయ్య, షేక్ రియాజ్, మార్తి పుల్లయ్య, సత్యాల శ్రీకాంత్, గడిపల్లి శ్రీను, బచ్చలకూరి అశోక్, పగిడికత్తుల వెంకటేశ్వర్లు, బచ్చలకూరి వంశీ, బచ్చలకూరి సందీప్,బచ్చలకూరి వీరబాబు, చెరుకుపల్లి వీరబాబు, కొత్తపల్లి సాయి , గుండ కోటి, మార్తి కొల్లయ్య, మీసాల విజయ్, దండ్యాల ఉమేష్, బచ్చలకూరి నరేష్, జక్కులూరి శ్యామ్, బచ్చలకూరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి

**- తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు**



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 2 నిజం చెప్పుతం న్యూస్,,మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ నాయకత్వంలో కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందటం నేటికీ 16 సంవత్సరాలు కావస్తుందని ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నిరుపేదలకు ఆరోగ్యశ్రీ రైతులకు ఉచిత విద్యుత్ మహిళలకు అభయ హస్తం రైతులకు రుణమాఫీ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయన ఒక్కడికే దక్కుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ పత్తి నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుగులోత్ మోహన్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోహన్ షేక్ మదార్ డీలర్ సైదా కిరణ్ నాగులు తదిదరులు పాల్గొన్నారు

# దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డికి ఘననివాళి

**- బోనకల్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం**

**- పూలమాలలు వేసి నివాళు లర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు.**

**- స్థానిక వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ**





బోనకల్ సెప్టెంబర్2 నిజంచెపుతాం బోనకల్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ అధ్యక్షులు తోటపల్లి స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాస్ రావు, క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సైదా నాయక్,గాంధీపథం మండల కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు, తిరుపతిరావు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**- తొమ్మిది రేకుల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో**



కేశంపేట సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించినారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు ప్రవేశపెట్టిన 108, ఆరోగ్యశ్రీ , వ్యవసాయదారులకు ఉచిత కరెంటు ,పథకం చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, లాలమోని చంద్రయ్య, గుత్తి శేఖర్, బండల రాజేందర్ రెడ్డి, నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి ,పోగుల నర్సింలు, మహాలింగం ,సుదర్శన చారి ,పబ్బతి మల్లయ్య నర్సింలు, బ్యాగరి మల్లయ్య, తిరుపతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖాజ హలి, అంతారం రాములు ,కందన శివయ్య ,యాదయ్య,టాగుర్ నాయక్,రమేష్ నాయక్,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



కేశంపేట సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం చనిపోయిన మంగళి సత్తెమ్మ కుటుంబానికి మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావన్ రెడ్డి రూ.5 వేలు, కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ సూర్య దినపత్రిక విలేకరి రమణ గౌడ్ రూ. 5 వేలు అందజేసి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆపద సమయంలో ఆదుకున్న మహనీయులకు మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంచి వెంకటయ్య, రొయ్యల అంజయ్య, ఎడమ హరికిషన్ రెడ్డి, మంగలి రామస్వామి, మంగలి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకై పార్టీలకతీతంగా ముందుకు రండి: కోదండరాం



సోమాజిగూడ, సెప్టెంబర్ 2(నిజం చెప్తాం): భారతదేశ వ్యాప్తంగా రోజురోజుకు బలహీనమైపోతున్న ప్రజాస్వామ్య పరిరక్షణకై ఎంపీలు పార్టీలకతీతంగా ముందుకు రావాలని ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం, చట్టాలు, ప్రజాస్వామ్యతంగా ప్రజలకు చెందాల్సిన హక్కులు రోజు రోజుకి హరించబడుతున్నాయని వాటిని పరిరక్షించుకునే బాధ్యత భారతదేశ మేధావులు రాజకీయ నాయకులు, ప్రజలకు సైతం ఉంది అని అన్నారు. అందుకే రాబోవు రాష్ట్రపతి ఎన్నికల కొరకు బాధ్యతగల నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉంది అని అందుకోసం భారతదేశవ్యాప్తంగా సంతకాల సేకరణలను చేపట్టామని అన్నారు. ఇప్పటికే దాదాపు 150 సంతకాల సేకరణ జరిగింది అని దాంట్లో పాత్రికేయులు,రాజకీయ నాయకులు,న్యాయ కోవిదులు, మేధావులు,సామాజికవేత్తలు ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ జర్నలిస్ట్ రామచంద్రమూర్తి , మల్లెపల్లి లక్ష్మయ్య, పాశం యాదగిరి సీనియర్ జర్నలిస్ట్ పాల్గొన్నారు.

# జై గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



అంబర్పేట్, సెప్టెంబర్ 2:( నిజం చెప్పుతాం)అంబర్‌పేట్ డివిజన్ న్యూ పటేల్ నగర్‌లో జై గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, లవంగు ఆంజనేయులు మరియు మహేష్ ముదిరాజ్ అధ్యక్షతన, భక్తులకు అర్థతైన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఅంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు కార్పొరేటర్ ఇంజినీర్ విజయ్ కుమార్ గౌడ్‌లి హాజరై, భక్తులకు స్వయంగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ పుణ్యకార్యక్రమంలో జై గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు వంగాల శేఖర్, సత్యం రాజు, కొంతం సత్యనారాయణ, పాశం సత్యనారాయణ, అనంతుల శంకర్, ఆగాచారి, వంజరి మహేష్, బాలరాజ్, శ్రీనివాస్ యాదవ్, ద్వారక్, గణేష్, నవనాథ్, రాజు, సందీప్, శివమణి తదితరులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలతో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# హ్యాట్రిక్ కొట్టిన మారబోయిన అనీల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మసీద్ బండ గ్రామంలో శ్రీ కృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డూ ప్రసాదంను 7.5 లక్షలకు వేలం పాట ద్వారా సొంతం చేసుకున్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. అయిదు రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డూను వేద మంత్రాల ఆశీర్వాచలతో గ్రామ ప్రజల సమక్షంలో నిర్వాహకులు ఘనంగా లడ్డూను అందజేశారు. వరుసగా మూడు సార్లు వినాయక లడ్డూను కొనుగోలు చేయడం సంతోషంగా ఉందని, సకల విఘ్నాలు తొలగి అందరికీ ఆ వినాయక ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, సినీ, సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఓ సంక్షేమ రారాజు అస్తమించిన రోజు

**- మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం చెరగని ముద్ర**



పాలేరు, సెప్టెంబర్ 02 ( నిజం చెపుతాం న్యూస్ )ఏ రంగంలోనైనా. కొంతమంది మహానుభావుల చరిత్రను లిఖించటానికి కొన్ని పేజీలు ఉంటాయి. అటువంటివారు భావితరాల్లో సైతం చెరగని ముద్ర వేస్తారు. అటువంటి నాయకుడుడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఏపీ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత. నిస్సత్తువలో ఉన్న కాంగ్రెస్ పార్టీని పాదయాత్ర చేసి అధికారంలోకి తీసుకువచ్చిన మహా మనిషి ఆయన. సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టించిన జననేత కూడా ఆయన. ఒక్క మాటలో చెప్పాలంటే అసలు సిసలైన నాయకుడు. ఆయన మరణించి 16 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ ప్రజలు నమ్మలేకపోతున్నారు. ఆ మహానేత చేసిన మేలును మరువలేక పోతున్నారు. నేడు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి "సందర్భంగా ప్రత్యేక కథనం."చెరగని ముద్రవైయస్సార్ అనే పదం వినగానే స్వచ్ఛమైన చిరునవ్వు కళ్ళముందు సాక్షాత్కరిస్తుంది. నమస్తే అక్కయ్య. నమస్తే చెల్లెమ్మా. నమస్తే తమ్ముడు.అంటూ ఆప్యాయంగా పిలిచే పిలుపు మన చెవుల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. అటువంటి మహానేత 2009 సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో నల్లమల అడవుల్లో ప్రాణాలు కోల్పోయారు. రాజశేఖర్ రెడ్డి రాజకీయ జీవితం పూల పాన్పు కాదు. ఫ్యాక్షన్ రాజకీయ కుటుంబ నేపథ్యం నుండి వచ్చినా ఆ నీడ పడకుండా సూపర్ పాలన అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత రాజకీయాలను ఎదుర్కొంటూ రాజకీయ ప్రత్యర్థులను ఢీకొడుతూ ఏపీలో కాంగ్రెస్ పార్టీని వరుసగా రెండుసార్లు అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిది. పేదల వైద్యుడిగావైయస్సార్ కడప జిల్లా పులివెందులలో 1949 జూలై 8న జన్మించారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డి తండ్రి రాజారెడ్డి స్థానిక రాజకీయాల్లో ఉండేవారు. కుమారుడు రాజశేఖర్ రెడ్డిని చట్టసభలకు పంపించాలని భావించేవారు. అంతకుముందే వైద్యవృత్తిలో అడుగు పెట్టారు రాజశేఖర్ రెడ్డి. పులివెందులలో పేదల వైద్యుడిగా ప్రస్థానం మొదలుపెట్టారు. వైద్యవృత్తిని కొనసాగిస్తూనే 1978లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. మంత్రిగాను పదవీ బాధ్యతలు చేపట్టారు. పులివెందులను కంచుకోటగా మార్చారు. వరుసగా ఐదు సార్లు అసెంబ్లీకి, నాలుగు సార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 1994లో అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ. 1999 లోను పరాజయం చవిచూసింది. అటు కేంద్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. అటువంటి సమయంలోనే 2003లో 1475 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు రాజశేఖరరెడ్డి. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఆ హామీలన్నీ తాను అమలు చేస్తానని ప్రజలకు వాగ్దానం చేశారు. మండుటెండలో సైతం ఆరుపదుల వయసులో పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను అర్థం చేసుకున్నారు. నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి కాకపోయినా కాంగ్రెస్ పార్టీ ద్వారా ఆ హామీలన్నీ అమలు చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చిన గొప్ప నేత రాజశేఖర్ రెడ్డి. ఉచిత "విద్యుత్ ఫైల్ పై సంతకం."2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు రాజశేఖర్ రెడ్డి. వ్యవసాయ రంగానికి ఎంతగానో ప్రాధాన్యమిచ్చారు. సీఎంగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలి ఫైల్ గా ఉచిత విద్యుత్ పై సంతకం చేశారు. 1100 కోట్ల వ్యవసాయ విద్యుత్తు బకాయిలను మాఫీ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108 వాహనాలు, 104 వాహనాలు, జల యజ్ఞం, వ్యవసాయ రుణాల మాఫీ.. ఇలా వినూత్న పథకాలతో ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సొంతం చేసుకున్నారు. అందుకే 2009లో కాంగ్రెస్ పార్టీ ఒంటరి పోరాటం చేయగా. టిడిపి నేతృత్వంలో మహాకూటమి ఒకవైపు. ప్రజారాజ్యం పార్టీ ఇంకోవైపు గట్టిగానే ఎదుర్కొన్నాయి. అయినా సరే కాంగ్రెస్ పార్టీని ఒంటి చేతితో గెలిపించి చూపించారు రాజశేఖర్ రెడ్డి. రెండోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. అక్కడకు నాలుగు నెలల తరువాత. అంటే సెప్టెంబర్ 2 ఉదయం 8:35 గంటలకు చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి గాను హైదరాబాదు నుండి బయలుదేరారు. 9.27 గంటల సమయంలో నల్లమల అటవీ ప్రాంతంలో హెలికాప్టర్ కుప్ప కూలిపోయింది. ఆ మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మృతితో ఉమ్మడి ఏపీ విషాదంలో మునిగిపోయింది. రాజశేఖర్ రెడ్డి భౌతికంగా దూరమై 16 సంవత్సరాలు అవుతున్నా.ఆయన స్ఫూర్తి తెలుగు నేలపై కొనసాగుతూ వస్తోంది.

# కార్మిక సంక్షేమ బోర్డు సూపరిండెంట్ ప్రైవేట్ వ్యక్తుల తో కుమ్మక్కు

**-కార్మికుల నిధులు ప్రైవేట్ వ్యక్తుల పాలు..**
**-సంక్షేమ నిధిని కోళ్లగొడుతున్న అక్రమార్కులు**
**-కార్మిక హక్కులను హరిస్తున్న సూపరిండెంట్**



%సోమాజిగూడ, సెప్టెంబర్ 2(నిజం చెప్తాం): తెలంగాణ కార్మిక శాఖను 12 సంవత్సరాలుగా కుర్చీని వదలకుండా స్థాన చలనం లేకుండా సూపరిండెంట్ రెహమాన్ అవినీతికి పాలపడుతూ బోర్డును శాశిస్తున్నాడని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర ఎక్సిక్యూటివ్ కమిటీ సభ్యులు బత్తుల రాజ శేఖర్, ద్యాగటి హరీష్ ఆరోపణలు చేశారు.మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గవర్నమెంట్ ఉద్యోగులు అయిన కార్మిక అధికారులు ఉండగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి సంక్షేమ పథకాలు వెల్లడం వెనుక సూపరిండెంట్ హస్తం కీలకంగా ఉందన్నారు.బోర్డులో సీనియర్ అధికారి అయినా సూపరిండెంట్ మద్దతుతోనే బోర్డులోకి ప్రయివేట్ వ్యక్తులు ప్రవేశించి అధికార బలంతో మొత్తం కార్మిక శాఖనే తమ గుప్పిట్లో పెట్టుకొనే ప్రయత్నం చేస్తున్నరని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులు. కార్మిక స్వేదంతో సమకూరిన నిధులు ఇలాంటి వ్యక్తుల చేతుల్లోకి వెల్లడం బాధాకరం అన్నారు.2019 నుంచి కార్మిక శాఖలో కార్మిక సంఘాల పాత్ర లేకుండా సూపరిండెంట్ రెహమాన్ చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో జిల్లాలలో మంజూరైనా కార్మిక సంక్షేమ పథకాల బడ్జెట్ అయనదానర్జీనే లాభంగా హైదరాబాద్ కి తీసుకొచ్చాడని కార్మిక నాయకులు-అధికారుల సమక్షం లో జిల్లాలో జరిగే స్క్రూటినీ కమిటీని తీసేసి కార్మికుల, కార్మిక సంఘాల హక్కులను కాల రాశాడన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మిక సంక్షేమ నిధి నిర్వహణలో కార్మిక సంఘాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అలాగే ప్రైవేట్ వ్యక్తుల జోక్యాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.సూపరిండెంట్ అధికార దుర్వినియోగంపై ఏసీబీ,సిబిఐ దర్యాప్తు జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.భవిష్యత్తులో బోర్డు కార్యకలాపాలు పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారుం

# నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత బియ్యం పంపిణి

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 02(నిజం చెపుతాంనారాయణఖేడ్ నియోజకవర్గంమున్సిపాలిటీకి చెందిన 5, 6 వార్డ్ లలో కల రేషన్ షాపులలో మంగళవారం రోజు నూతన రేషన్ కార్డులు ఉచిత బియ్యం పంపిణీ చేసినా ప్రభుత్వం కాంగ్రెస్ అని బడుగుబలహీన వర్గాలకు రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ దేనని తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మున్సిపాలిటీ డీలర్లు అందరు కలిసి శాలువాతో ఎమ్మెల్యే గారినీ సన్మానించరూ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మునిసిపల్ వైస్ చేర్మెన్ కౌన్సిలర్ లు . వార్డు సభ్యులు కార్యకర్తలు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి ఆర్థిక సాయం చేయూత



పాలేరు, సెప్టెంబర్ 02 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సొంత నిధులనుండి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ఊటుకూరు సురేందర్ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మరియు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి మండల నాయకులు మామిడివెంకన్న, కుక్కల హనుమంతురావు, సుద్దేపల్లి గ్రామ నాయకులు కడియాల శ్రీనివాస్ రావు, గరిడేపల్లి రామారావు, చేజర్ల బాబురావు, తోళ్ల నాగేష్, దారమళ్ళ వెంకటేశ్వర్లు, లంజపల్లి వీరబాబు, కమ్మకంటి ముక్కంటి, కమ్మకంటి నరసింహారావు, తోళ్ల ప్రవీణ్, తోళ్ళ బాబురావు, తోళ్ళ గణేష్, బొడ్డు నరసింహారావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం...





**- పర్యావరణం ను పరిరక్షిద్దాం**

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 02 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): - శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు. పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ ,తార నగర్, తుల్జాభవాని దేవాలయం ప్రాంగణంలో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడుహావినాయకుడు. అని హాఅందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని హాఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని హాదేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగహావినాయకహాచవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు.అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియజేసారు. పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య హాఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి,పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం మంగళవారం రోజు నియోజవర్గ కేంద్రంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుకల్లో పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలు కొనియాడారు. పేదల ఉచిత వైద్యం ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్మెంట్ చేసిన ఘనత వైయస్ గారిది అని నిరుపేదలకు రూపాయికి కిలో బియ్యం అందజేసిన ఘనత మన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారిది అని తెలిపారు ఆయన అడుగుజాడల్లో నడుస్తు పేదలకు ఉచిత రేషన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేస్తూ ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ ఉచిత కరెంటును ఇచ్చిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. పేదలకు ఏది చేసినా కూడా అది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైయస్సార్ వర్ధంతిలో నియోజకవర్గ ముఖ్య నేతలు కార్యకర్తలు మున్సిపాలిటీకి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణి

**- పాల్గొన్న ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 02(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజికవర్గం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన ఆహార భద్రత కార్డులు పంపిణి కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లొ ముఖ్య అతిగా ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ పాల్గొని ఆహార భద్రత కార్డులు పంపిణి చేసి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని అదనంగా కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో చేర్చుతున్నామని . 13,000 కోట్ల ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాలకి చెందిన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీరుస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమం లొ డీలర్ ఆనంద్,బావుగి లక్ష్మణ్, బోయిని దామోదర్,బావుగి శివకుమార్, అరేటి వెంకట్ రెడ్డి,బోయిని రాజశేఖర్, సి హెచ్.దత్తగౌడ్, సి.నర్సింహా రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 02(నిజం చెపుతాం) మంగళవారం రోజు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి నాయకత్వంలో , కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మంగళవారం రోజు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా మరియు రస్తా రోకో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు%ా%.తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి,కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది.సిబిఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే....నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు.....తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి....లేదంటేముమ్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని....బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని అన్నారు.ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు...ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్,మాజీ మండల కోప్షన్ సభ్యులు నవాబ్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,మాజీ కౌన్సిలర్ విట్టల్, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్,గోపాల్, మాజీ సర్పంచులు వెంకటేశం, సిద్ధు, సురేష్ నాయకులు కొమ్ము శేఖర్, నర్సింలు, అబ్బు పటేల్ తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు అన్ని దేవాలయాల్లో నిషేధం

**- దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరస్వామి**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాల్య వివాహాలు నిర్వహించడం ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని దేవాదాయ ధర్మాదాయ సహాయ కమిషనర్ ఎం వీరాస్వామి పేర్కొన్నారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకై రూపొందించిన లి హెచ్చరిక బోర్డ్లి ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థను వారి కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. హెచ్చరిక బోర్డులను ఆలయాల వద్ద అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు రాతపూర్వక ఆదేశాలను జారీ చేశారు.ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు.ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే మన అందరి లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, కే శ్రీనివాస్ మరియు సహాయ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్ మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఇందిరా భవన్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలతో ఘనంగా నివాళు లర్పించినారులి



# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నా సహకారం ఉంటుంది**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి**



నాగారం సెప్టెంబర్ 02. నిజం చెపుతాం నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం ఉంటుందని తెలిపారు. స్నేహ కళా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా అన్నదాన దాత ఎర్ర సావిత్రి,యాదగిరి, సహకారంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పానుగంటి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లు గౌడ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంపాల రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రా%శీ%రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ,పిఎసిఎస్ డైరెక్టర్స్ అవిలయ్య, రావుల సత్తయ్య, శేఖర్ రెడ్డి, గట్టు లక్ష్మీకాంత్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల కరుణాకర్, నాతి వెంకన్న, మందుల వెంకన్న, యాట భాస్కర్, బాబీష్, స్నేహ కల యూత్ సభ్యులు, ప్రజలు,వివిధ యువజన సంఘాల నాయకులు,తదితరులు నా

# మణుగూరు సుందరయ్య నగర్‌లో విజయ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో దీపోత్సవం

**- సుందరయ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మణుగూరు: సెప్టెంబర్ 2(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని సుందరయ్య నగర్‌లో విజయ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో సాయంత్రం భక్తిశ్రద్ధలతో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా దీపాలతో కాంతులీనగా వెలిగిపోగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. చిన్నారులు, మహిళలు దీపాలను వెలిగించి స్వామివారికి ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.దీపోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, భక్తుల ఉత్సాహం చూస్తూ తిలకించారు.సుందరయ్య నగర్‌లో ఘనంగా కుంకుమ పూజా కార్యక్రమం మణుగూరు సుందరయ్య నగర్‌లోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజా కార్యక్రమం మంగళవారం మహిళల సద్భక్తి వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఆలయ ప్రాంగణమంతా మహిళలతో కళకళలాడింది.కార్యక్రమానికి హాజరైన వందలాది మహిళలు అఖండ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కుంకుమ పూజలో భాగంగా మహిళలు హరివిల్లు వర్ణాల సాంప్రదాయ వేషధారణలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా దేవాలయం ప్రాంగణంలో శ్లోకోచ్చారణలు, మంగళహారతులు, హరినామసంకీర్తనలు ఆలకించడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుంకుమ పూజా మహొత్సవం ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా నిర్వహించే సంప్రదాయం అని తెలిపారు. కుంకుమ పూజ ద్వారా గృహ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యము కలుగుతాయని పురాణాలలో ప్రస్తావించబడిందని, ప్రతి మహిళ తప్పక పాల్గొని స్వామి ఆశీర్వాదాలు పొందాలని సూచించారు.కార్యక్రమం అనంతరం మహిళలకు తీర్థప్రసాదాలు, వితరణ నిర్వహించారు. స్థానికులు, భక్తులు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సుధా వెంకటేశ్వర్లు అక్కినపల్లి సత్యనారాయణ మేదరమెట్ల యాదగిరి నక్క సురేష్ రాహుల్ నక్క వాసు సెంట్రింగ్ ప్రసాద్ రాయగిరి నగేష్ ఎడారి శ్రీను బంకు శివ మహేష్ అశోక్ సంతు చక్రీధర్ బొబ్బ రవి తాళ్లపల్లి యాదగిరి గౌడ్ కుంట లక్ష్మణ్ సత్యనారాయణ సాత్విక్ ధర్మ తేజ ల్యాబ్ వెంకట్ మధుసూదన్ రెడ్డి బంటి ఎస్ ఆర్ కె స్కూల్ శ్రీనివాసరావు సాత్విక్ ధర్మ తేజ మున్నా సాయి వికాస్ నితిన్ బబ్బులు శివ నాగరాజు వంట మాస్టర్ సంగయ్య డెకరేషన్ మడకం బంకు సంతోష్ వెంకటేశ్వర్లు మహిళలుఇటికాల మాధవి సుధా మాధవి మేదరమెట్ల లక్ష్మి గ్యాస్ రమా అనిత రజిత రామ కృష్ణా స్టూడియో దేవి బెంగళూరు బేకరీ అక్షిత కేతినేని రేణుక అక్కినపల్లి మునేశ్వరి అశ్విని భవాని మంజుల లక్ష్మి సూర్య కళ సౌజన్య భవ్య శ్రీ బుడ్డిమరియు కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ గవర్నర్ ఆమోదించాలి


**- టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**



హుజూర్ నగర్, సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని, దీనిని గవర్నర్ వెంటనే ఆమోదించాల్సిన అవసరం ఉందని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అభిప్రాయపడ్డారు హుజూర్నగర్‌లో సిమెంట్ పరిశ్రమల కార్మికుల సమావేశంలో పాల్గొన్న రో షపతి మాట్లాడుతూ, ఈ రిజర్వేషన్ ఎన్నో పోరాటాల ఫలితమని, రాబోయే స్థానిక ఎన్నికల కంటే ముందే అమలు కావాలని కోరారుఅలాగే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై దృష్టి సారించిన ఆయన %-% అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, గ్రామపంచాయతీ, మున్సిపల్, మెప్మా ఉద్యోగులు మరియు సిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు 26,000 వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పరిశ్రమల కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రతి ఒక్కరికీ ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, 60 ఏళ్లు దాటిన వృద్ధ కార్మికులకు నెలకు 10,000 వృద్ధాప్య పింఛన్ అందించాలని శీతల రోషపతి కోరారుఈ సమావేశంలో నాగరాజు, గోపి, హజారు, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

హుజూర్ నగర్ సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు స్థానిక వ్యాపారవేత్త శ్రీ కొత్త వెంకటేశ్వర్లు వారి ధర్మపత్ని సుజాత వారి కుమారులైన ప్రదీప్, సందీప్, వారిచే 30వేల విలువైన కంప్యూటర్ను పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ యొక్క బహుకరణకు సహకరించినటువంటి శ్రీమతి తమ్మన సుజాత గారికి, మరియు దాతృత్వం చాటిన కొత్త వెంకటేశ్వర్లు దంపతులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దాడి నర్సిరెడ్డి గారు మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినిలు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియబరచి సన్మానం అందించింది, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు




జయప్రద మరియు ఉపాధ్యాయులు పాల్గొని సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# యూరియా పంపిణీ కార్యక్రమాన్నీ పర్యవేక్షించిన సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర



బోనకల్ సెప్టెంబర్ 2 నిజం చెపుతాం మండల పరిధిలోని రావినూతల, పెద్దబీరవల్లి, కలకోట, బ్రాహ్మణపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో యూరియా పంపిణీ కార్యక్రమాన్నీ పర్యవేక్షించిన సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్రైతులు యూరియాను అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని, అలాగే యూరియాను ఒకేసారి కాకుండా దఫ దఫాలుగా వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు అని పేర్కొన్నారు.సహకార సంఘాలలో ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, సేల్ రిజిస్టర్లు,పాస్ మిషన్ పరిశీలించారు.ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్నారు.రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారుఅదే విధంగా రైతులకు నానో యూరియా వాడకం పై అవగాహన కల్పించారు, నానో యూరియా వాడటం ద్వారా 80 నుంచి 85 శాతం నత్రజని వినియోగ సామర్థ్యం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చు అని పేర్కొన్నారు.అధిక వర్షాల కారణంగా ముంపుకు గురైన పత్తి, వరి,వివిధ పంటలలో ముందుగా నిలిచి ఉన్న వర్షపు నీటిని చిన్న చిన్న కాలువలు ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేసుకోవాలి అని తెలియజేశారు.వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మధాతు లోపం వచ్చే అవకాశం ఉంది కాబట్టి 10 గ్రాములు యూరియా లేదా 19:19:19 లేదా 13:0:45 10 గ్రాములు లీటర్ నీటిలో కలుపుకొని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సెక్రటరీలు ,ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.





**- జనసేన పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్.**

**- సరి కొప్పుల నాగేశ్వరావు ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, సెప్టెంబర్ 2 /నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని ప్రధాన కూడలి వద్ద హుజూర్ నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు అధ్వర్యం లో మంగళవారం పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలు నిర్వహించడం జరిగింది, భారీ కేక్ కట్ చేసి , కేక్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో 100 శాతం విజయం తో దేశం లోనే గొప్ప విజయాన్ని అందేలా వ్యూహం రచించి కూటమి విజయం లో ప్రముఖ పాత్ర వహించింది జనసేన పార్టీ అని తెలియ చేశారు రాబోయే రోజుల్లో కూడా జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తి గా ఎదిగేలా పవన్ కళ్యాణ్ గారు ఆలోచన చేస్తున్నారు అని తెలియ చేశారు..ఈ కార్య క్రమంలో జనసేన నాయకులు వాసు నాయడు,కొమ్మరాజు శ్రీను, నాగ చారి, సాయి చరణ్, అంజి, విజయ్,ఆనంద్,యూసుఫ్, మహేష్,ప్రతాప్, వంశీ మరియు జనసైనుకులు తదితరులు పాల్గొన్నారు.

# వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం):-నిజామాబాద్ జిల్లా లో నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే.డాక్టర్.ఆర్.భూపతి రెడ్డి నివాళ్ళర్పించారు. . నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహా నేతకు ఘన నివాళి మనసున్న నాయకుడి జ్ఞాపకం అమరమే

**- నేటికి ప్రజల గుండెల్లో పదిలంగా వైయస్సార్ సంక్షేమ పథకాలు-**
**- సంక్షేమ పథకాలను అంకురార్పణ చేసిన మహా నీయుడు వైయస్సార్-**
**- రైతుల పాలిటి దైవం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ ఆర్-**
**- మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించాలి-**
**- చెరగని చిరునవ్వు.... నేటికి ప్రజల హృదయాల్లో-**
**- మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఆధ్వర్యంలో మాజీ సీఎం స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి.**



కోదాడ, సెప్టెంబర్ 02( నిజం చెపుతాం )ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాలను అంకురార్పణ చేసిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించి ఆయన మాట్లాడారు. నాడు ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం, వృద్ధాప్య, వితంతు ,వికలాంగ పింఛన్లు రైతులకు ఉచిత విద్యుత్తు ఆరోగ్యశ్రీ ,కుయ్ కుయ్ అని 108, పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి ఫీజు రియంబర్స్మెంట్ రైతులకు సాగునీరు కోసం ప్రాజెక్టులు వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముఖ్య మంత్రి గా రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన రైతు పక్ష పాతి వైఎస్ ఆర్ అన్నారు. చెరగని చిరునవ్వు తో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకున్న మహా నేత వైఎస్ ఆర్ అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలన్నారు అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పారా సీతయ్య, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం వార్తకు స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నాగారం సెప్టెంబర్ 02. నిజం చెపుతాం మేము నడిచేది ఎలా అంటూ ఆవేదన, వర్షం వస్తే బురదమయం, స్పందించాలంటూ కాలనీవాసుల డిమాండ్,అనే వార్త మంగళవారం నిజం చెపుతాం పత్రికల్లో ప్రచురితం కాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ దృష్టికి తీసుకువెళ్లి, ఆయన సహకారంతో కాలనీ సమస్య త్వరలో పరిష్కరిస్తామని మంగళవారం వారు నిజం చెపుతాం ప్రతినిధి కి తెలిపారు




# గ్రామాలలో మౌలిక సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం**



నాగారం సెప్టెంబర్ 02. నిజం చెపుతాం గ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిగ్రామాలలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరు బాటలో భాగంగా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. ప్రభుత్వం రెండు సంవత్సరాల అవుతున్న గ్రామపంచాయతీకి ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజలు సమస్యలు చెబుదామనుకుంటే వినేవారు దిక్కులేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా వీధుల్లో నీళు నిలువ ఉండడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు అంటు రోగాలు, విష జ్వరాల బారిన పడుతున్నారని అంటువ్యాధులు, విష జ్వరాల నుండి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేనందుకు ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య నిధులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సిపిఎం మండల కమిటీ సభ్యులు కడెం కుమార్, గుడుపురి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శివ శ్రీను, నాయకులు మల్లయ్య, మంజుల, సైదులు, వెంకన్న, అంతమ్మ పాల్గొన్నారు

# రెడ్డి గారి ఆధీనంలో దొరవారి పెత్తనం

**- ఇబ్బంది పడుతున్న రైతులు**

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్,( రూరల్)హుజూర్నగర్ మండలం వేపల సింగారం పీఎస్పీఎస్సి నందు రాత్రికి రాత్రే యూరియాను మాయం చేస్తున్న బడాబాబులు వివరాలకు వెళితే హుజూర్నగర్ మండలంలో అతిపెద్ద గ్రామపంచాయతీ అయినా వెపల సింగారం పీ ఎ సిఎస్ నందు యూరియా మాఫియా జరుగుతున్న పట్టించుకోని అధికారులు క్యూలో నిలబడ్డ దొరకని యూరియా అధికార పక్ష నాయకులు ఒక్కొక్క 10 ఆధార్ కార్డు తీసుకువచ్చి యూరియాను గద్దల తన్నుకొని పోతున్నారు అసలే యూరియా దొరకక ఇబ్బంది పడుతుంటే మధ్యలో అధికారపక్ష రాజకీయ నాయకులు సామాన్య రైతుకు యూరియా లేక గోసపడుతున్న పట్టించుకోని అధికారులు ఒక మంత్రి ఇలా కాలంలో జరుగుతున యూరియా మాఫియాలు అరికట్టాలని రైతులు కోరుతున్నారు అధికారులు సామాన్య రైతులకు మరియు రాజకీయ నాయకులను ఒకే విధంగా చూసి అందరికీ సమానంగా చేయవలసిందిగా రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు మేల్కొని త్వరగా పరిష్కరించగలరని లేనియెడల రోడ్డు మీద ధర్నా చేయాల్సి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు

# కాలేశ్వరంపై విష ప్రచారం మానుకోవాలి!!

**- ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్ట్ కాళేశ్వరం**
**- పోలీస్ కేసులకు భయపడేది లేదు**
**- బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి - సులవ జనార్ధన్**




జన్నారం,సెప్టెంబర్ 02,(నిజం చెపుతాం న్యూస్) ఈరోజు జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల్ ఆటోపాయింట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కోటి ఎకరాలకు నీళ్లు అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేయడం జరిగింది.ప్రాజెక్టుపై తప్పుడు రిపోర్టు తయారుచేసి కేసీఆర్ గారిని జైలుకు పంపాలనే విష ప్రచారం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలు అమలకు నోచుకోవడం లేదని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుందని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కేసీఆర్,కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు. రైతులకు సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎంతగానో అభివృద్ధి జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్,మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్,మాజీ మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్,పార్టీ సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్,సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు జాడి గంగాధర్,బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ రాములు నాయక్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తేజవత్ భరత్ నాయక్,మండల నాయకులు ప్రేమ్ సింగ్,వొల్లాల నర్సాగౌడ్,రాగుల శంకర్,రాజు నాయక్,నరేష్ గౌడ్,మహేష్,ప్రశాంత్,రాజు, ఎల్లయ్య,కార్యకర్తలు,ప్రజలుపాల్గొన్నారు.ం

# అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి



చర్ల సెప్టెంబర్ 2( నిజం చెపుతాం) అపర భగీరథుడు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల దివంగత మాజీ ముఖ్యమంత్రి. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగింది టీపీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్ హాజరయ్యారు ముందుగా సీనియర్ నాయకులు గుండెపూడి భాస్కరరావు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు ఆరోగ్యశ్రీ 108. ఫీజు రిబంబర్స్మెంట్. అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన గొప్పనాయకుడు ప్రజల సంక్షేమం కోసం ఆఖరి శ్వాస వరకు పరితపించిన మహా నాయకుడు పేద ప్రజల ఆరాధ్య దైవం వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో. మాజి ఎంపీటీసీ మడకం పద్మజ సాల్మన్ రాజ్ విజయ్ నాయుడు మైపా జోగారావు. మేడి భాస్కర్. ఉగాకు సత్తిబాబు చింతయ్య. తదితరులు పాల్గొన్నారుం

# చందుర్తి మండలంలో ఘనంగా కుంకుమ పూజ






ఎచందుర్తి,సెప్టెంబర్ 02,మన వార్త. గణేష్ నవరాత్రుల్లో భాగంగా చందుర్తి మండలం తో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం కుంకుమ పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.చందుర్తి మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాథుడి కి అర్చకులు రాజూరి సద్గుణాచారి వేదమంత్రోత్సారణలతో మంగళవారం 20 మంది ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం నిర్వహించే కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.. అనంతరం హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రం లో రెయిన్బో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక మహిళలు కుంకుమ పూజలో పాల్గొన్నారు. అనంతరం గణనాథుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.జోగాపూర్ గుడిపేట కుంకుమ పూజ సహార యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు అమరబండ విజయ్,శ్రీకాంత్,నవీన్, మధు, వంశీ, అఖిల్, వర్ధన్,వరుణ్,విష్ణు, నాగరాజు,జలంధర్, పాల్గొన్నారు.

# ఏక్ భారత్ శ్రేష్ట భారత్ జాతీయ క్యాంప్‌కు బయలుదేరిన ఆలేరు ఎన్‌సీసీ కాడేట్లు

ఆలేరు సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) వరంగల్ పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో జరుగుతున్న ఏక్ భారత్ శ్రేష్ట భారత్ జాతీయ సమైక్యత క్యాంప్‌లో పాల్గొనడానికి ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది ఎన్‌సీసీ కాడేట్లు,ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం బయలుదేరారు.ఈ క్యాంప్ సెప్టెంబర్ 2 నుండి 13 వరకు జరగనుందని దూడల వెంకటేష్ తెలిపారు.ఇందులో తెలంగాణతో పాటు బీహార్,జార ండ్,ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి కాడేట్లు పాల్గొంటారు.వివిధ రాష్ట్రాల విద్యార్థులు తమ సంస్కృతి,సంప్రదాయాలు,చరిత్ర,అలవాట్లు వంటి అంశాలను పరస్పరం పంచుకుంటారని,దీని ద్వారా విద్యార్థుల్లో జాతీయ సమైక్యత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.



# పేదలకు ఇళ్లు, స్థలాలు ఇవ్వాలని సిపిఐ డిమాండ్

ఆలేరు సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో కొలనుపాక, ఆలేరు మండల గ్రామాలలో భూ పోరాటాలు కొనసాగుతున్నాయి.కొలనుపాకలో సర్వే నంబర్ 8లో ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండగా,అర్హులైన పేదలకు పంచాలని,ఆలేరు బీరప్పగుడి వద్ద మిగిలిన స్థలాలు కూడా పేదలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినా పేదల బతుకులు మారలేదు.రాజ్యాంగం ప్రకారం ప్రతి పేదవానికి తిండి,గూడు,గుడ్డ ఉండాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చెప్పారు.కానీ ఇప్పటికీ పేదవాడు మధ్యకుండి క్రియలు కూడా చేయలేక దయనీయ పరిస్థితుల్లో ఉన్నాడు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదల సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపుతోంది.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోకపోతే,సిపిఐ పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి,పోతు ప్రవీణ్,మాటు జానమ్మ,జంగ సరళ,మోతే భవాని,బొడ్డు ఆంజనేయులు,చింతన నీలమ్మ,పిట్టల శ్రీదేవి,బుచ్చిగారి యాదమ్మ,భాగ్యలక్ష్మి,సంధ్య, ఆలేటి పూలమ్మ,కొండ అరుణ, రేఖ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుర్చీల అందజేత

ఆలేరు సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) ఆలేరు మండలం పరిధిలోని శారాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం నాడు దాతలు ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్యశ్రీ,రాం నర్సయ్య,ఆలేరు మూడవ వార్డు మాజీ కౌన్సిలర్ బేతి రాములు లు కలిసి మొత్తం 30 కుర్చీలను అందజేశారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ భార్గవి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కోసం అడిగిన వెంటనే కుర్చీలను అందించిన దాతల సహృదయతకు కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రి సంక్షేమమే మా ధ్యేయమని సిబ్బంది మరింత కృషి చేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నామని అన్నారు.తదనంతరం దాతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది కృష్ణారెడ్డి,శోభారాణి,యాకయ్య,అనూజా,సునీల్,ఫజల్,మరియమ్మ,ఎ ార్వతి తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక నాయకులు పుట్ట



మల్లేష్,బింగి రవి,శనిగరం రవి,శరాబు సంతోష్,అంజన్ కుమార్ లు హాజరయ్యారు.

# జర్నలిస్టు సుధాకర్ గౌడ్‌ను సన్మానించిన గౌడ సంఘం నేతలు..

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 02: సీనియర్ జర్నలిస్టు తడుక సుధాకర్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నేతలు మంగళవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనంసాక్షి బ్యూరో గా పనిచేస్తున్న తడక సుధాకర్ గౌడ్ ఇటీవల టీఎస్ జెయు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియామకం అయ్యారు. కాగా సుధాకర్ గౌడ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు కంకటి రాజవీరు గౌడ్ తో పాటు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సుధాకర్ కు శాలువాను కప్పి, పూలబోకే అందించి సన్మానం చేశారు. సుధాకర్ మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, కోలా తిరుపతి గౌడ్, కె.వి అశోక్



గౌడ్, జక్కు రమేష్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గొడిశెల సునీల్ కుమార్ గౌడ్, జాన లక్ష్మణ్ గౌడ్, కునూరు భగత్ గౌడ్, శ్రీపతి శివగౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, ముత్యాల ప్రశాంత్ గౌడ్, గౌని శివ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృత కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ సాయం

ఆలేరు సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) ఇటీవల 3వ మరియు 8వ వార్డులలో గుడ్లకుంట్ల శ్రీనివాస్,శ్యామల రాజేశ్వర్ లు అనారోగ్యంతో మృతిచెందగా,వారి కుటుంబాలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపన్నహస్తం అందించారు.బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత చనిపోయిన ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఎ.ఎజాస్,ఎగ్గిడి శ్రీశైలం,పాము అనిత,శివ,వల్లపు ఉప్పలయ్య,జూకంటి సంపత్,అదే విధంగా 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కలకుంట్ల లోకేష్,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్,బాల్దే రాములు,కంసాని మహేష్,బరిగే శ్రీనివాస్,మెరుగు శ్రీధర్,గడ్డమీద సాయినాథ్ తదితరులు హాజరయ్యారు.





# యూరియా సరఫరాపై రైతుల ఆందోళన - వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల సెప్టెంబర్ 2 ( నిజం చెపుతాం) యూరియా సరఫరా పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యేజడ్చర్ల కేంద్రానికి చేరిన యూరియా రేక్ %-% కలెక్టర్‌తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ప్రతి సెంటర్‌కి సమానంగా యూరియా పంపిణీ జరగాలని కలెక్టర్ గారిని కోరిన ఎమ్మెల్యే రైతులకు నమ్మకమిచ్చిన ఎమ్మెల్యే %-% "2 గంటల్లో యూరియా మీ సెంటర్‌కి చేరుతుందని హామీహామీ మేరకు వచ్చిన యూరియా అన్నదాత ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా జడ్చర్ల కేంద్రంలోని ఆగ్రో సెంటర్ %-% 2 వద్ద యూరియా కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతుల తో మాట్లాడిన జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డిరైతుల సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే , మధ్యాహ్నం లోపే యూరియా రేక్ జడ్చర్ల కేంద్రానికి చేరుకుంటుందని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం జడ్చర్ల కేంద్రానికి వచ్చిన యూరియా రేక్ ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయితో కలిసి పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి రైతు కోసం నేను కట్టుబడి ఉన్నానని, యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కఠిన చర్యలతీసుకుంటామని, ఒక సెంటర్ కి ఎక్కువ, ఇంకో సెంటర్ కి తక్కువ అనే పరిస్థితి జరగదు. ప్రతి రైతుకు సమానంగా, సమయానికి ఎరువులు చేరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెల్లడించారు.అన్నదాత కష్టపడి పంటలు పండిస్తారు. వారికి కావాల్సిన ఎరువులు సమయానికి అందకపోతే పంట నష్టపోతుందన్నారు. అలాంటి పరిస్థితి ఎవరికీ



రానీయమని,కలెక్టర్ తో కలిసి అన్ని సెంటర్లలో సమానంగా పంపిణీ జరిగేలా నిఘా పెడతామన్నారు.రైతు కష్టమే ఈ దేశానికి జీవనాధారంమని,నా నియోజకవర్గంలోని ప్రతి రైతు ధైర్యంగా పంట పండించుకునేలా నేను ఎల్లప్పుడూ మీ పక్కనే ఉంటానని హామీ ఇచ్చారు.ఎరువుల సరఫరాలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నన్ను సంప్రదించండని,సమస్యలు తక్షణమేపరిష్కరించబడతాయని" అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రైతులను ధైర్యం చెప్పారు.తరువాత ఆగ్రో సెంటర్ %-% 2 దగ్గర కు వచ్చి మళ్లీ రైతులను కలిసిన ఎమ్మెల్యే , రెండు గంటల్లో యూరియా మీ సెంటర్ వద్దకు చేరుతుందని, అందరూ ప్రశాంతంగా ఉండి యూరియా తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి సరిపడా యూరియా అందుతుందని అని స్పష్టంగా తెలిపారు.

# మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పై పదే పదే ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారు

మునుగోడు సెప్టెంబర్ 02 (నిజం న్యూస్): ఆంధ్రజ్యోతి ప్రతికను తలపించేలా అందజ్యోతి అనే నకిలీ పేపర్ ను క్రియేట్ చేసి కాళేశ్వరం లో అవినీతి లేదు అనే హెడ్ లైన్ తో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనని ప్రస్థావించని మాటలను తమ ఇష్టానుసారంగా రాస్తూ ఆ అందజ్యోతి పేపర్ క్లిప్పింగ్ లను సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు.కాలేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల కోసం కట్టిందని మొట్టమొదట అసెంబ్లీ లో ప్రస్తావించిందే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటినుండి కూడా కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై అనుమానాలు ఉన్నాయని మీడియా ముందు చెప్పిందే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయంగా మారిందని కేవలం కాంట్రాక్టర్లు, కెసిఆర్ కుటుంబం లబ్ధి కోసమే నిర్మిస్తున్నారని ఎన్నోసార్లు గొంతెత్తి సమాజానికి చాటి చెప్పింది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై పదేపదే సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు వార్తలు నిరాధార వార్తలు ప్రచారం చేస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు ఇలాంటి తప్పుడు వార్తలు నిరాధార వార్తలు రాస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారు...

# వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు**

మునుగోడు సెప్టెంబర్ 02 (నిజం న్యూస్): రైతు సంక్షేమానికి మార్గదర్శిగా ఆరోగ్యశ్రీ జలయజ్ఞం ఒంటి పథకాల ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించిడం జరిగిందిఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, పాలకూరి యాదయ్య, పాల్వాయి జితేందర్ రెడ్డి,



కుంభం చెన్న రెడ్డి, పందుల భాస్కర్, ఆరేళ్ల సైదులు, అప్పారావ్, రామ్ రెడ్డి, బొల్లం మహేష్, మదగోని రుషి గౌడ్, మహేష్, సాయి, చారి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు...

# అన్ని గ్రామ గ్రామపంచాయతీల నందు తుది ఓటర్ల జాబితా

మునుగోడు సెప్టెంబర్ 02 (నిజం న్యూస్): రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మునుగోడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నందు తుది ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్ వివరాలు ప్రచురించనైనది. కార్యక్రమానికి ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు...




# గొర్రెలు మేకలకు నట్టల మందుతో పాటు అన్ని రకాల వ్యాక్సిన్లు అందజేయాలి

**- గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్.**

**- మాటేడు పోలేపల్లి గ్రామాలలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు.**

తొర్రూరు సెప్టెంబర్ 02(నిజం చెప్పుతాం)గొర్రెలు మేకలకు నటల మందుతో పాటు అన్ని రకాల వ్యాక్సిన్లు మందులు ప్రభుత్వం పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జి ఎం పి ఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మాటేడు పోలేపల్లి గ్రామాల సొసైటీ అధ్యక్షులు బొల్లం వెంకన్న, పెద్దబోయిన రామ్మూర్తి ల ఆధ్వర్యంలో జి ఎం పి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గతంలో వెటర్నరీ హాస్పటల్లో అన్ని రకాల మందులు వ్యాక్సిన్లు అందజేసేవారని ప్రస్తుతం గొర్రెలు మేకలకు ఎలాంటి మందులు అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్ల కాపర్లు గొర్రెలు మేకలకు మందులు కొనలేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని



ప్రభుత్వం స్పందించి అన్ని రకాల మందులు అందజేసి గొర్ల కాపరులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, గజ్జి యాకయ్య, బొల్లం సాయికుమార్, బొల్లం లింగయ్య, బొల్లం రాములు, ఉప్పలయ్య, విష్ణు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాల రైతులకు మదర్ డైరీ నుండి రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య**

చింతపల్లి సెప్టెంబర్ 02 నిజం చెపుతాం.రైతులకు మదర్ డైరీ నుండి రావలసిన పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున చింతపల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ రంగారెడ్డి జిల్లాలోని వేలాది మంది రైతులకు మదర్ డైరీ నుండి సుమారు 40 కోట్ల రూపాయల పాల బిల్లులు మూడు నెలల నుండి రాకుండా పెండింగ్లో ఉన్నాయని వెంటనే చెల్లించాలని పాలకవర్గాన్ని కోరారు మదర్ డైరీ పాలకవర్గం అలాగే ఎండి నిర్లక్ష్యం వల్ల మూడు నెలల నుండి పాల బిల్లులు రాకపోవడం మూలంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని బిల్లులు ఇప్పించాలని కోరారు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన యూరియా సకాలంలో రాకపోవడం మూలంగా కొరత ఏర్పడి రైతులు ఎరువుల షాపు దగ్గర యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది అయినా రైతుకు రెండు బస్తాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న దుస్థితి ఏర్పడింది రైతులు యూరియా కోసం పడుతున్న తిప్పల అంతా ఇంతా కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుజిల్లా వ్యవసాయ అధికారులు రైతులకు సరిపడు యూరియా



అందిస్తున్నామని తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారు జిల్లాలో అనేక ప్రాంతాల్లో నిత్యం యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తున్న స్థితి జిల్లా అధికారుల కనబడుట లేదా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు.సిపిఎం మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు కమిటీ సభ్యులు ఎండి సర్దార్ జిల్లా నరసింహ పి మదర్ కడారి కృష్ణయ్య శివ శ్రీనివాస్ కడారి బాలయ్య బచ్చున గోని వెంకటయ్యలి తదితరులు పాల్గన్నారు

# ప్రజలకు మౌలిక సదుపాయ కల్పనలో ప్రభుత్వం పూర్తిగావైఫల్యం

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.**

**- సిపిఐ (ఎం.ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్....**

బయ్యారం:సెప్టెంబర్. 02.(నిజం చెపుతాం)ఎన్నికల ముందు యిచ్చిన హామీ లను అమలు చేయాలని ఈరోజు గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో లో జరిగిన జనరల్ బాడీ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య డిమాండ్ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక ఉచిత పథకాలుహామిలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం మీద విమర్శలు చేయడం తప్పాఏఒక్కటి అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.దేశానికి రైతే రాజు అని పాలకులు చెప్పడమే తప్ప రైతులకు సరైనటువంటి కాలంలో యూరియా కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొని ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి రావలసిన ఎరువులు రావడంలేదని ప్రచారం చేయడం తప్ప ముందు జాగ్రత్త చర్యగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో అందించడం కోసం తగిన చర్యలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. గ్రామ పంచాయతీలకు సరైనటువంటి నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలలో చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నా,ప్రభుత్వం కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విద్యా వైద్యం సామాన్య ప్రజలకు అందకుండా



పోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. అనంతరం పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ బండారి ఐలయ్య, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ మురళీకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నాగేశ్వరావు, ఓకే పద్మ, తుడుం వీరభద్రం, రామగిరి బిక్షం ,తోకల వెంకన్న, నేతకాని రాకేష్,ఏపూరి వీరభద్రం, రామచంద్రుల మురళి, నరసింహ, చింత వెంకన్న, తిరుమలేష్ ,సోమక్క, నాగేశ్వరరావు, దేశెట్టి రవి, ఐలయ్య, శేషు ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ వసతి గృహముల ప్రారంభోత్సవం





మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్, సెప్టెంబర్, 02( నిజాం న్యూస్ ) మహబూబాబాద్ పట్టణంలోని మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్,దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలికలు,బాలుర, హాస్టల్ ప్రారంభించి, మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి, స్వాతి, ప్రకాష్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం, తదితర వైద్య విద్యార్థిని,విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందన్నారు. తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు,ఎన్సిడి నీ నియంత్రించాలని అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు, అవయవాల మార్పిడి ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్ గా మారాలని సూచించారు. వైద్య రంగంలో నూతన టెక్నాలజీ వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యంకు కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమంపై ముందుకు సాగుతుందని, జిల్లాకు (18) టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి మరింత యూరియా కోటాను సాధించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని ఆయన చెప్పారు, వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి అవసరం ఉన్న మౌలిక వసతులను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర అటవీ,దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వైద్యశాఖ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరారు.ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కాబట్టి పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే వైద్య,నర్సింగ్ కళాశాలు నిర్మించి మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరును ఆపరేట్ చేయాలని, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జేఎన్టీయూ, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు, స్టేడియం, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అభివృద్ధికి వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ, అటవీ దేవదాయ శాఖ మంత్రులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఎంఈ డాక్టర్ కె. నరేంద్ర కుమార్, ఎన్ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాల వద్ద ఘనంగా కుంకుమ పూజ నిర్వహణ



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 2, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఈగల్ యూత్ 15వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక మండపం వద్ద వేద మంత్రాలతో మంగళవారం మహోత్సాహంగా కుంకుమ పూజ నిర్వహించారు. గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి స్వామివారిని దర్శించుకొని పూజలు చేసుకున్నారు. సంప్రాదాయ పద్ధతిలో మంగళ హారతులు ఇచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కుంకుమ పూజ అనేది మహిళల ఆధ్యాత్మిక శ్రద్ధను, ఐక్యతను ప్రతి బింబించే పవిత్ర ఆచారం, ప్రతి ఇంట్లో శాంతి, ఆనందం, ఐశ్వర్యం కలగాలని గణపతి ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన దాతలు, గ్రామ పెద్దలు, మహిళా సభ్యులందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



అడవిదేవులపల్లి:సెప్టెంబర్ 02(నిజం న్యూస్)జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అడవిదేవులపల్లి లో ఘనంగా జరిగాయి.ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి బాణా సంచా పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ,పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నటువంటి కార్యకర్తకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే హాస్పిటల్ నిమిత్తం 50 వేల రూపాయలు మరణం చెందితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందే విధంగా జనసైనికులకు క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకురావడం జరిగింది అని అన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్,కనకయ్య,జానీ పాషా,భార్గవ్,అనీల్,మసూద్ పాషా,బండి ఆది,కరుణాకర్,రాజేష్, బ్రహ్మయ్య,బాలకృష్ణ,శివ,లక్ష్మణ్,శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడవటూరు యాదగిరిగుట్ట బస్సు పునరుద్ధరణ కోరిన ఎస్.ఎఫ్.ఐ



ఆలేరు సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) కొడవటూరు - యాదగిరిగుట్ట వయా రఘునాథపురం,నిజామాబాద్ %-% యాదగిరిగుట్ట మార్గాల్లో ఆగిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీసులను విద్యార్థుల సౌకర్యార్థం వెంటనే పునరుద్ధరించాల్సిందిగా ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ కొడవటూరు%-%యాదగిరిగుట్ట బస్సు టెండర్ గడువు ముగియడంతో సర్వీసు ఆగిపోయిందని,దీని వలన కొలనుపాక,రాఘవపురం,కాచారం,కమటం గూడెం,రఘునాథపురం గ్రామాల నుండి రోజూ ఆలేరు పట్టణానికి చదువుకోడానికి,పనుల కోసం వచ్చే దాదాపు 200 మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.బస్సు రాకపోవడం వలన రఘునాథపురం నుండి భువనగిరి మీదుగా తిరిగి ఆలేరు చేరుకోవాల్సి వస్తోంది.దీంతో విద్యార్థులు ఆలస్యంగా కళాశాలలకు వెళ్తున్నారని,కొందరు విద్యకు దూరం కావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.యాదగిరిగుట్ట డిపో మేనేజర్ తక్షణమే చర్యలు తీసుకుని బస్సును పునరుద్ధరించాలని,లేని యెడల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని కాసుల నరేష్ హెచ్చరించారు.

# ఒక 1కోటి 84 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం)అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిచిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో సుమారు 1 కోటి 84 లక్షల రూపాయలతో సీవరేజ్ స్టార్మ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో ప్రణాళిక బద్ధంగా దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాళేశ్వరంపై సీబీఐ విచారణను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆందోళన...





బయ్యారం:సెప్టెంబర్. 02.(నిజం చెపుతాం)బిఆర్ఎస్ పార్టీ పై రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్ నివేదికను రేవంత్ రెడ్డి ప్రభుత్వం హడావిడిగా అసెంబ్లీలో అర్ధరాత్రి ప్రవేశపెట్టిందని కాళేశ్వరంపై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీ-ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలు-పు మేరకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో మంగళవారం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డులో పార్టీ నాయకులు,వివిధ గ్రామాల మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డ్ మెంబర్లు,నాయకులు, బైఠాయించి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ పార్టీ కాలేశ్వరం పైన కుట్రలు చేస్తోందని ఆరోపించారు.తెలం-గాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రాకు తరలించేందుక రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆరోపించారు.బీజేపి కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రలను సమర్థంగా తిప్పి కొట్టాలని అన్నారు. ఇది కేసీఆర్‌పై చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలంగాణ నదీ జలాలను పక్క రా-ష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగమేనని పేర్కొన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని అన్నారు. ని-న్నటి దాకా సీబీఐకి వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చాడని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆంగోతు బిందు,గంగుల సత్యనారాయణ,ఆంగోత్ శ్రీకాంత్,ఏనుగుల ఐలయ్య, భానోత్ శ్రీను నాయక్,బానోత్ లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న,జరుపుల శ్రీను,రామకోటి,నీలారపు సంపత్,కీర్తీ ఉదయ్,వీరభద్రం,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ విజయవంతం..

**- పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలపై కదిలిన విద్యార్థులు:**
**- విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లిన కలెక్టరేట్:**
**- వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి:**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 2, (నిజం చెపుతాం)భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతుందని మండి పడ్డారు, అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్లు, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో అలసత్వం వహించడం సరికాదని అన్నారు, రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వాటిని విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని, పెరిగిన ధరలకనుగుణంగా మెస్- కాస్మోటిక్ చార్జీలను పెంచి బకాయిలు విడుదల చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయొద్దని అన్నారు విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని డిమాండ్ చేశారు వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయక పోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి, జలంధర్, అరుణ్, విష్ణు, యశ్వంత్ ,కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.











# కేంద్రం ఎన్ఈపీకి బదులు తెలంగాణ సొంత విద్యా విధానం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020 విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేకంగా నూతన విద్యా విధానాన్ని రూపొందించేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ అంశంపై తటస్థ వైఖరితో ఉన్న రాష్ట్ర సర్కార్, తాజాగా సొంత పాలసీ రూపకల్పన కోసం ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ అధ్యక్షుడు ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి నియమితులయ్యారు.

# కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

**- బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మేకల ఎల్లయ్య**



చందుర్తి సెప్టెంబర్ 2(నిజం న్యూస్):తెలంగాణ జీవన వరప్రదాయని, కెసిఆర్ మానస పుత్రిక అయినా కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసి వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మేకల ఎల్లయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల ఎల్లయ్య ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం ధర్నా రాస్తారోకోతో పాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చందుర్తిలోని అమరవీరుల స్థూపానికి టిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ హటావో కాళేశ్వరం బచావో అంటూ నినదిస్తూ రోడ్డుపై బైఠాయించి సుమారు అరగంట పాటు ధర్నా రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాలు ఎక్కడికి అక్కడే స్తంభించిపోవుగా పోలీసుల జోక్యంతో ధర్నా విరమించారు. అనంతరం పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి గోదావరి జలాలతో అభిషేకించారు.

# కాలేశ్వరం పై కాంగ్రెస్ విష ప్రచారం

**- రేవంత్ రెడ్డి మీరు పాలమూరు బిడ్డ అయితే పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయండి**



ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెపుతాం )సెప్టెంబర్ 02 కాళేశ్వరంపై కాంగ్రెస్ అవలంబించే తీరు సిగ్గుచేటు బిఆర్ఎస్ ఏదుల మండల కేంద్రంలో ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు సిబిఐ కి అప్పగించడాని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం నిర్వహించి కాళేశ్వరం ప్రాజెక్టు పై కమిషన్ చెత్త కమిషన్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు దొంగవిధానాలు ఇప్పుడు కొత్త డ్రామా మొదలుపెట్టి సిబిఐ కి అప్పగించే పత్రాలు కూడా దొంగ పత్రాలను అంటూ వాటిని కమీషన్ పత్రాలు దగ్ధం చేయడం జరిగింది. ఏదుల మండలంలో అంబేద్కర్ చివరస్త దగ్గర బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మధుగం రమేష్ యాదవ్, బంకల సునీల్, శంకర్ నాయక్, ఉప సర్పంచ్ శేషయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, పీ.అబ్దుల్లా యాదవ్, బోయ బాలస్వామి, భాస్కర్ రెడ్డి, బిచ్చిరెడ్డి, రాముడు యాదవ్, బోయ స్వామి, నరేష్ యాదవ్, ఆనంద్ నాయక్, సురేష్ నాయక్, రాజు నాయక్, రమేష్,కె.శేషయ్యా,బీరయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి..



**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ డా. వై ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆయన సేవలను ఆయన కొనియాడారు.మంగళవారం హైదరాబాద్ మాదాపూర్ లో గల కార్యాలయంలో వైయస్ ఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో 108 అంబులెన్స్ సర్వీసులను ప్రవేశపెట్టి మనిషికి అత్యవసర వైద్య సేవలు అందించిన గొప్ప నాయకుడ వైయస్సార్ అని ఆయన అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన ప్రజాపక్షపాతి వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ఆయన గుర్తుకు చేసుకున్నారు.రైతు పక్షపాతిగా ఉచిత విద్యుత్ అందించాడు.రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశారన్నారు.ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యాపరమైన చేయూతనందించిన మహా నాయకుడని ఆయన పేర్కొన్నారు.మహిళలకు పావుల వడ్డీ రుణాలు అందించారు.ఇలా నిరుపేదలకు ఉపయోగపడే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన మనస్ఫూర్తిగా నివాళులర్పించారు.కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, రమేష్, ఆర్యభవన్ శీను, కొత్తకోట శేఖర్ లు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి







**- ఫీజు గోడు తీరేది ఎన్నడు**
**- స్కాలర్షిప్ లో రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు**
**- నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 02(నిజం చెపుతాం)పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,స్కాలర్షిప్లు రాక విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో ఉన్నాయని,రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు అన్నారు మంగళవారం రోజున ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతోటి ఛలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది,విద్యార్థులకు పోలీసుల మధ్య తోపులాట జరిగింది,అడ్మినిస్ట్రేటివ్ అధికారి జగన్ మోహన్ ప్రసాద్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ...గత ఆరు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని గత పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం స్కాలర్షిప్లు విడుదల చేయకుండా కాలయాపన చేసింది ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేసింది,అదే విధంగా ప్రజాపాలన పేరుతో అధికారులను వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడం పూర్తిగా విఫలమైందని,పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ చూసి ఎత్తడం లేదని తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తా ఉన్నది స్కాలర్షిప్లు రాక విద్యార్థులు భవిష్యత్తు అంధకారంలో ఉన్నాయని ఫీజు గోడు తీరేది ఎన్నాడో అదే విధంగా ప్రభుత్వాలు మారుతున్న గానిహా విద్యార్థుల భవిష్యత్తు మారడం లేదని భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలిపోయిందని అదేవిధంగా చౌటుప్పల్ మోత్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్నికల హామీ మిగిలిపోతుందని అదేవిధంగా మండలానికి జూనియర్ కళాశాలలో ఏర్పాటులో ప్రభుత్వం చిత్తశుద్ధిహాలేదని రాష్ట్రంలో మద్యానికి ఎక్సైజ్ శాఖ మంత్రి కేటాయించారు కానీ విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలుహా చెప్పుకోవడానికిహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి కేటాయించకుండా కాలయాపన చేస్తా ఉన్నది జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ పూర్తిగా శిథిలా వ్యవస్థలో చేరాయి వాటి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదేవిధంగా తెలంగాణ విద్యాసంస్థలు అంటేనే గురుకులాలని చెప్పుకుంటున్నహాప్రభుత్వం గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపకుండా కాలయాపన చేస్తా,గురుకుల రోజుకు ఫుడ్ పాయిజన్ గురవుతున్న ఏ విద్యార్థిని పరామర్శించకుండా ప్రభుత్వం,అధికారులు నిర్లక్ష్యం చూపిస్తున్నారని,గురుకులాల సమస్యలను పరిష్కరించాలని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు కాలినడకన ప్రైవేటు వాహనాల్లో వెళ్తున్నారు, తక్షణమే ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు బస్సులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని, ప్రైవేట్ విద్యా సంస్థలకు లోత్తాసు పలుకుతున్న జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేని పాఠశాలలపై గుర్తింపు రద్దు చేయాలని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలని ప్రభుత్వ పాఠశాల నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుక్కుట్ల శివాని,జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్,జగన్ నాయక్,గాయత్రి, సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ పుట్టల ఉదయ్ హిందువు రాణి జిల్లా కమిటీ సభ్యులు ఎండి.నేహాల్ నరేందర్, పూజిత,శ్రావణ్ మహేష్ సతీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ విష ప్రచారం...





**-మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం)తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వర్ ప్రాక్టుపై ఘోష్ కమిషన్ వేసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ బి.ఆర్.ఎస్ శ్రేణులు అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమము చేపట్టింది.ఇట్టి నిరసన కార్యక్రమములో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి,కృష్ణా నదులపై ప్రాజెక్టులు కట్టకుండా తెలంగాణకు కాంగ్రెస్,టి.డి.పి పార్టీలు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు.తెలంగాణ సాధించిన కె.సి.ఆర్ కృష్ణా నదిపై పాలమూరు,రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించి 12లక్షల ఎకరాలకు సాగు నీరు అదేవిధంగా గోదావరి నదిపై రికార్డ్ స్థాయిలో 3ఏండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి 70లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి తెలంగాణను సస్యశామలం చేశారని అటువంటి మహానాయకునిపై 94వేల 300కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్లు దోచుకున్నారని కమిషన్ వేసి రేవంత్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విమర్శించారు.కేంద్ర జలవనరుల ఇంజనీర్స్ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించి కె.సి.ఆర్ అద్భుతం సృష్టించారని కితాబు ఇచ్చిన విషయాని రేవంత్ మరవొద్దని హితవు పలికారు.అన్ని శాఖల అనుమతులు తీసుకొని ప్రాజెక్ట్ పూర్తి చేసిన కె.సి.ఆర్ సమర్ధతను తట్టుకోలేక ఆరోపణలు చేస్తున్నారని తన గురువు చంద్రబాబు మెప్పు కోసమే కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేండ్లు అవుతున్నా 10శాతం మిగిలిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయకుండా తమ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడం కోసం కె.సి.ఆర్ పై కుట్ర కమిషన్ వేసి దుష్ప్రచారం చేయడం దారుణమని నిజంగా రేవంత్ పాలమూరు బిడ్డ అయితే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాటిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, పరంజ్యోతి, గులం ఖాదర్, కే మాణిక్యం, జాత్రు నాయక్, పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో మహిళల సంక్షేమానికే పెద్దపీట





**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం)ప్రజా ప్రభుత్వం లో మహిళల సంక్షేమానికే పెద్దపీట వేస్తున్నామని గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన 103 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళల పేరుతోనే అనేక సంక్షేమ పథకాలకు అమలు చేస్తుందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా 200 యూనిట్లు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలు రాష్ట్రంలో ఎక్కడ బస్సు ప్రయాణం చేసినా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు.మీ పిల్లలు మంచిగా చదువుకోవడానికి మంచి కళాశాలలు కట్టిస్తున్నామని,ప్రతి కాలనీల్లో ఎప్పుడూ జరగని అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. అందులో భాగంగా రోడ్లు , డ్రైనేజీలను పార్కులను, విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళలను అన్ని విధాలా ఆదుకోవాలని, వారికి అండగా నిలవాలనీ పావలావడ్డీ బకాయిలు చెల్లించామని ఆయన తెలిపారు. మీరు కూడా మిమ్మల్ని నిండు మనసుతో దీవించి, ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు సిజే బెనహార్, సుధాకర్ రెడ్డి , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జాజి మొగ్గ నర్సింహులు, మోతీలాల్,షేక్ ఉమర్, హన్మంతు, చిన్న, రామకృష్ణ, నాయకులు లీడర్ రఘు,అనుప ఆంజనేయులు,చందు యాదవ్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు:

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 2,(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నా బిఆర్ఎస్ నాయకులు, కార్యాకర్తలు. మండల కేంద్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ అవి నీతి చేశారని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ సిబిఐ ఎంక్వయిరీ కి ప్రతిపా దించడంతో బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళన బాట చేపట్టింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వినాయక యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

**- విజేతలకు బహుమతి ప్రధానోత్సవాలు చేసిన అసోసియేషన్ సభ్యులు.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 02(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సంజీవవ నగర్ ఏరియాలో గల వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో సోమవారం రోజు సాయంత్రం గణపతి మండప ఆవరణలో మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో సుమారు 30 నుంచి 40 మంది మహిళలు తమ తమ ముగ్గుల పోటీల ప్రదర్శనలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన ప్రధామ బహుమతి పెంట మహేశ్వరి,ద్వితీయ బహుమతి వైకుంఠాపురం కవిత,తృతీయ బహుమతి వంగ శిరిష,నాలుగవ బహుమతి పోకల రాణి, పోటీలలో గెలుపొందిన మహిళలకు శాలువాలతో సత్కరించి బహుమతి ప్రధానోత్సవాలు చేసిన వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో గోపరాజు



సచిన్,చీకటిమల్ల హరిబాబు,ఉదయ్,నంగునూరు విజయ్,విగ్రహ దాత పెంట గోపినాథ్,పెంట ఉపేందర్,వైకుంటపురం. యాదగిరి,వైకుంట పురం,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలు

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 2 మండల కేంద్రం లో దివంగత మహానేత మాజీ ముఖ్య మంత్రి వర్యులు డా " వై య స్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి వేడుక కార్యక్రమం జీకే వీధి మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహానికి పూలమా పూలమాలతో నివాళులర్పించి జోహార్ వైయస్సార్ అంటూ మారం ఒకేలా వైయస్సార్ అభిమానులు కార్యకర్తల మధ్య వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహానేత వైయస్సార్ ముఖ్యమంత్రి అవ్విన తరువాత పేదప్రజలు కోసం ప్రతిష్టత్మాకమైన పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు,"ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్,పీజు రీయంబర్స్ మెంట్,108, 104,పోడు భూమి పట్టాలు, జలయజ్ఞం,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు వంటివి ఉన్నాయని ఆయన మరణం అనంతరం అయన కుమారుడు,వైఎస్ఆర్సిపి అధినేత వైస్ జగన్ మోహన్ రెడ్డి 2019-2025 లో ముఖ్య మంత్రి గా అధికారం చేపట్టిన తరువాత "నవరత్నాలు" పథకాలు కాకుండా ఎన్నో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.



ప్రతీ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కోసం కృషి చేసి, రాబోయే కాలంలో జగన్ మోహన్ రెడ్డి ని మరల ముఖ్య మంత్రి చేసుకోవడానికి పాటు పడాలని కోరారు.అనంతరం హాస్పిటల్ కి వెళ్లి రోగులకు రొట్టె లు,పండ్లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో జీ.కే వీ మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ పదవుల్లో ఉన్న నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునుగోడులో ఘనంగా గణపయ్యకు పూజలు

మునుగోడు సెప్టెంబర్ 02 (నిజం న్యూస్): మునుగోడు మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు.మునుగోడు మండల కేంద్రంలో 1 వార్డులో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ చారి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.. పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,గోలి మారయ్య,పెరుమాళ్ళ యాదగిరి,పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,గాలి జీవన్,బసనగర రాము,ముచ్చపోతుల పవన్,,చింతపల్లి వంశీ,విఘ్నేశ్వర కమిటీ సభ్యులు , కాలని వాసులు పాల్గొన్నారు...



# కొత్త రైస్ కార్డులు పంపిణీ

కాకినాడ, సెప్టెంబర్ 2 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ నియోజవర్గం కరప మండలం లో కరప, పెనుగుదురు, అరట్లకట్ల, జెడ్ బావవరం, కోరుపల్లి గ్రామాల్లో కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఆదేశాలు మేరకు జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళి రైస్ డిపో దగ్గరికి వెళ్లి లబ్ధిదారులకు కొత్త రైస్ కార్డులు ఇవ్వడం జరిగింది ఈ



కార్యక్రమంలో కూటమి నాయకులు కరప మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్రగడ రమేష్ పెనుగుదురు సొసైటీ అధ్యక్షులు రెడ్డిపల్లి నారాయణరావు నీటి సంఘం అధ్యక్షులు తుమ్మలపల్లి గోవిందరాజులు మాజీ ఎంపీటీసీ సభ్యులు తుమ్మలపల్లి మాచరావు వీర మహిళా గుబ్బల భవాని జనసేన గంట నాని బాబు జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్ టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్న యాళ్ల సత్యనారాయణ పోలిశెట్టి తాతీలు మండల ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ కరప గ్రామ అధ్యక్షులు పేకేటి దుర్గాప్రసాద్ తెలుగు టిడిపి మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి కొరుపల్లి జనసేన పార్టీ అధ్యక్షులు దేవి శెట్టి చంద్రశేఖర్ రెడ్డి సత్యనారాయణ తోట కృష్ణ జెడ్ బావవరం టిడిపి సీనియర్ నాయకులు మహేంద్రబాబు జనసేన పార్టీ అధ్యక్షులు ఉదయ శంకర్ సీనియర్ నాయకులు ప్రసాద్,మూర్తి,అరట్లకట్ల జనసేన పార్టీ అధ్యక్షులు బత్తిన సతీష్ నక్క మళ్ళీ సొసైటీ అధ్యక్షులు వీరన్నచౌదరి బచ్చల విజయబాబు మార్కండేయులు మట్టపర్తి కొండ దాసరి వీరబాబు బండారు వెంకటేశ్వరరావు యళ్ల హరినాథ్ మహేష్ మరియు జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు అధికారులు డీలర్స్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్02, (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సెప్టెంబర్ 07,వ తారీకున ఉచిత మైగా వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే తల్లి అయినటువంటి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాల వలన ఎంతోమంది పేద ప్రజలకు కంటి సమస్యలు తొలగుతున్నాయని,అవసరమైన వారికి కళ్ళ అద్దాలు,కంటి ఆపరేషన్లు చేయించి నియోజకవర్గం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని ఈ సందర్భంగా మునగాల రమణారెడ్డి ఆయనకు నియోజకవర్గ ప్రజల నుండి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# అక్షర ఆంధ్ర-ఉల్లాస్ ద్వారా సంపూర్ణ అక్షరాస్యత సాధిద్దాం





కాకినాడ, సెప్టెంబర్ 2 (నిజం ప్రతినిధి) అక్షర ఆంధ్ర %-% ఉల్లాస్ ద్వారా సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా కాకినాడ జిల్లా పిఠాపురం నందు మున్సిపల్ కమిషనర్ కె. కనకారావు మెప్మా నందు అక్షరాస్యత కేంద్రాలను ప్రారంభించి అక్షరాస్యులు మాత్రమే సమాజంలో జరిగే అన్యాయాన్ని ప్రశ్నించగలరని తద్వారా అవినీతిని అరికట్ట గలరని అందు కోసం అందరు చదువు కోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో ఉపసంచాలకులు, వయోజన విద్యాశాఖ పసుపులేటి పోశయ్య గారు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం 100% అక్షరాస్యత సాధించే లక్ష్యం తో గొల్లప్రోలు నగర పంచాయతి పరిధిలో మెప్మా నందు అక్షరాస్యత కేంద్రాలను ప్రారంభించారు. కాకినాడ జిల్లాలోని అన్ని మండలాలలోని అన్ని అక్షర కేంద్రాలను సెప్టెంబర్ 8 అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం రోజున తప్పని సరిగా ప్రారంభించాలని తెలియజేసారు. ఈ కేంద్రాల ప్రారంభం కార్యక్రమములో వార్డు కౌన్సిలర్స్ గురువులుగా మారి నేరుగా నిరక్షరాస్యులకు భోదించడం విశేషం. గొల్లప్రోలు నగర పంచాయతి అక్షరాస్యత కేంద్రానికి ఆరోగ్యం బాగాలేక పోయిన కొజ్జరపు లక్ష్మి (55) చదువు పై ఇష్టం తో హాజరగుట నిరక్షరాస్య అందరికి ఆదర్శం.ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా ఉల్లాస్ నోడల్ ఆఫీసర్ అనిశెట్టి వెంకట రావు రెడ్డి, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వాసం శెట్టి త్రిమూర్తులు, జిల్లా గణాంక సహాయకులు వడిసెల సునీల్ ఆనంద్ బాబు, సిటీ మిషన్ మేనేజర్, పిఠాపురం వెంకట లక్ష్మి, సిటీ మిషన్ మేనేజర్, గొల్లప్రోలు శ్రీదేవి అలాగే వార్డు కౌన్సిలర్స్ హాజరైనారు. వాలంటీర్స్ కట్టా శ్రావణి , ఎస్ వరలక్ష్మి, కె బేబి, జి ఎస్ వి దుర్గ అభ్యాసకులకు తరగతులు నిర్వహించారు.

# సీఎం ప్రజావాణి కి బ్యాటరీ వెహికల్





**- వృద్ధులు,వికలాంగులకు ఉచిత రవాణా కోసం**
**- పూజలు చేసి బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించిన చిన్నారెడ్డి,దివ్య దేవరాజన్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 02 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి ప్రజావాణికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా బ్యాటరీ వాహనాన్ని మంజూరు చేసింది.రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , సీఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ బ్యాటరీ వాహనానికి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం పూజలు నిర్వహించి లాంఛనంగా ప్రారంభించారు.సీఎం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై ధరఖాస్తులు అందజేసేందుకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు ప్రధాన రహదారి మేన్ గేటు నుంచి పిటిషన్లు అందజేసే భవనం వరకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించేందుకు ఉద్దేశించి రూ. ఏడు లక్షల విలువ చేసే బ్యాటరీ వాహనాన్ని వినియోగించనున్నారు.


# దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు సెప్టెంబర్:02తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కెనాల్ రోడ్ వద్దగల స్వర్గీయ డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద బలభద్రపురం గ్రామశాఖ అధ్యక్షులు కొవ్వూరి రామారెడ్డి(కోట రాము)ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఆనాటి దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రియతమా నాయకులు అయిన డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఆయన పరిపాలన విధానం గురించి ఆయన ప్రవేశపెట్టిన పథకాలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి రామారెడ్డి(కోటరాము),మాజీ అధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి,ఎంపిటిసి-1 సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి,మాజీ సాప్ డైరెక్టర్ గుబ్బల ఆలేఖ్య లాజరు, సొసైటీ మాజీ అధ్యక్షులు సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి,నల్లమిల్లి వెంకటరెడ్డి(బుల్లిరాజు గారి వెంకటరెడ్డి), సత్తి శ్రీనివాసరెడ్డి,జమిందార్,శ్రీను, కర్రి సీతారామారెడ్డి, కర్రి అచ్చిరెడ్డి(4వార్డు మెంబెర్),కర్రి దుర్గారెడ్డి(శ్రీనుగారిమేనల్లుడు),ద్వారంపూడి బుల్లిస్వామి రెడ్డి,గుడిమెట్ల విశ్వనాధ రెడ్డి, గోలుగురూ దుర్గారెడ్డి, ద్వారంపూడి దుర్గారెడ్డి,వీరబాబు,సత్యానందం, గౌరి,మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



# మోడరన్ డిగ్రీ కాలేజీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ మాణిక్యంకు ఆత్మీయ సత్కారం

తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 2..నిజం చెపుతాం న్యూస్.. రాజమండ్రిలో మంగళవారం అమరావతి సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన ఇండస్ట్రీయల్ టూర్ నందు రామచంద్రపురం డాక్టర్ లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ స్పోక్ పర్సన్ కిరణ్, సంస్థ ఇంచార్జ్ లోకేశ్వరి సంయుక్తంగా రామచంద్రపురం పట్టణానికి చెందిన డాక్టర్ లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి. మాణిక్యంను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాణిక్యంను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాంచౌదరి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, మోడరన్ డిగ్రీ కళాశాల సిబ్బంది అభినందించారు.



# చెరువువీధి వరసిద్ధి వినాయకుని 20వ నవరాత్రి ఉత్సవాలు

నిజం చెపుతాం న్యూస్ న్యూస్:బిక్కవోలు, సెప్టెంబర్:02తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చెరువువీధి లో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక 20 వ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మల్లిడి వెంకటరెడ్డి శ్రీమతి వెంకటలక్ష్మి దంపతుల మొక్కుబడి నిమిత్తం వారి మనవడుని వినాయక స్వామివారి కి ఇచ్చి తిరిగి కమిటీ వారి పాట కార్యక్రమంలో 101116(పదివేల నూట పదఆరు రూపాయలు) కి పాడుకోవడం జరిగింది.వారు పడుకున్న అమౌంట్ కమిటీ వారికి అందజేసి వారి మనవడిని కమిటీ వారి చేతులు మీద గా అందుకోవడం జరిగింది అని తెలియజేసారు...



# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసేన నాయకులు

ం నిజం న్యూస్ జీ కె వీధి అల్లూరి జిల్లా న్యూస్ సెప్టెంబర్ 2 గూడెం కొత్త వీధి, అల్లూరి సీతారామరాజు జిల్లా:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు గూడెం కొత్త వీధి మండలంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు స్థానిక కళ్యాణ మండపంలో అరకు పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్ మరియు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలు ఆధ్వర్యంలో జరిగినవి.వేడుకల్లో కేక్ కట్ చేయడంతో పాటు పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజల కోసం చేసిన సేవలను, కృషిని, పట్టుదలని నాయకులు ప్రస్తావించి ప్రశంసల వర్షం కురిపించారు. కార్యక్రమాన్ని మరింత అక్కర్లగా మార్చిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు హాజరైనవారిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాత్రికేయులను గౌరవిస్తూ, గొర్లె వీర వెంకట్, కయ్యం బాలు, సిద్దు, మార్క్ ఆధ్వర్యంలో దుస్సాలులు కప్పి సన్మానించారు.వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షుడు కొండలరావు,



ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, రీమేల రాజేశ్వరి, బిజెపి అధ్యక్షుడు కాకూరు శేఖర్, వివిధ పంచాయతీలకు చెందిన జనసేన పార్టీ అధ్యక్షులు, జనసేన వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకలు జనసేన కార్యకర్తల మధ్య ఐక్యతను, నాయకుడైన పవన్ కళ్యాణ్ పట్ల గల గౌరవాన్ని మరోసారి చాటిచెప్పాయి

# నూతనంగా బాధ్యతలు తీసుకున్న అధికారులను మర్యాదపూర్వకంగా కలసిన బీజేపీ నాయకులు






నిజం న్యూస్ జీ కె వీధి మండలం అల్లూరి జిల్లా సెప్టెంబర్ 2అల్లూరి సీతారామరాజు జిల్లా. గూడెం కొత్తవీధి మండలం. లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న అధికారులను. మండల డెవలప్మెంట్ అధికారి. ఎంపీడీవోగా. బాధ్యతలు తీసుకున్న. ఇమాన్యుల్. గారికి. మండల వ్యవసాయ అధికారిగా. డి గిరిబాబు. గారికి. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిపార్ట్మెంట్. డాక్టర్. రూష శ్రీమో. గారికి.పుష్పగుచ్ఛమిచ్చి. దుస్సాలువతో సన్మానించి మర్యాదపూర్వకంగా. కలిసిన. గూడెం కొత్త వీధి. బిజెపి నాయకులు. ఈ యొక్క కార్యక్రమంలో. గూడెం కొత్త వీధి. భారతీయ జనతా పార్టీ. మండల అధ్యక్షులు. కాకూరు శేఖర్. గూడెం కొత్త వీధి. ఎంపీటీసీ. జిల్లా వైస్ ప్రెసిడెంట్. రీమల రాజేశ్వరి. మాజీ జిల్లా వైస్ ప్రెసిడెంట్. బోండ్ల చిరంజీవి. రీమల పాల్.జిల్లా యువ మోర్చా. కార్యదర్శి. ముట్టడం లక్ష్మణ్. లకే రాము. మండల కోశాధికారి. లకే ప్రసాద్. మండల వైస్ ప్రెసిడెంట్. కరణం రామచంద్ర. కొండబాబు. పాంగి శోభ రాణి. బూడిద ధార లమ్మ. రాజు. బూడిద పెద్దబ్బాయి. కార్యకర్తలు పాల్గొన్నారు.

# 84 మందికి వైద్య పరీక్షలు

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 02 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: కొంకుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జీ.విజయలక్ష్మి ఆధ్వర్యంలో కొమరిపాలెం గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించి 84 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ వాతావరణ మార్పులు అధిక వర్షాల వల్ల సోకే వ్యాధుల నుండి ముందస్తు జాగ్రత్త చర్యలు గా ఈ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఇక్కడ వచ్చిన వారికి రక్త పరీక్ష చేసి హెచ్ బి టెస్ట్, బిపి టెస్ట్, ఆర్ బి ఎస్, డెంగ్యూ టెస్ట్, ఆర్డి టెస్ట్ చేసి సీజనల్ లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించామని, తమ సిబ్బంది బృందాలుగా విడిపోయి గ్రామంలో జ్వరాలు,లార్వా నివారణపై సర్వే చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో




సూపర్వైజర్స్,ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 2..నిజం చెపుతాం న్యూస్...ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అవెన్యూ వాట్చెర్ చింతలపూడి సత్యనారాయణ (షావుకారు) ను ఘనంగా సత్కరించారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ మాట్లాడుతూ గత 18 సంవత్సరములుగా హసన్ బాద గ్రామ పంచాయతీకి అవెన్యూ వాట్చెర్ గా ఎనలేని సేవలందిస్తున్న చింతలపూడి సత్యనారాయణను అభినందిస్తూ ఈ సందర్భంగా సత్కరించుకోవడం సమంజసమన్నారు.గ్రామ పంచాయితీ కార్యదర్శి సబ్బిళ్ళ ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ.నరహరశెట్టి సతిబాబు సర్పంచ్ తదితరులు సత్యనారాయణను శాలువాతో పూలమాలతో



సత్కరించి వస్త్రములు , చేతి గడియారం బహూకరించారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో సచివాలయం,పంచాయితీ రెవిన్యూ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వీసీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 2..నిజం చెపుతాం న్యూస్....ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ ఎస్. ప్రసన్న శ్రీ పుట్టినరోజు సందర్బంగా మంగళవారం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు వీసీని రాజమండ్రి యూనివర్సిటీ ప్రాంగణంలో కలిసారు. ఈ సందర్బంగా రావు వీసీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేసారు. ఈ సందర్బంగా జి. వి. రావు మాట్లాడుతూ.... విద్యారంగానికి వీసీ ప్రసన్న శ్రీ అమూల్యమైన సేవలు చేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్ నందు వీసీ ప్రసన్న శ్రీ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని రావు ఆకాంక్షించారు.



# గ్రేడ్ -1 పంచాయితీ సెక్రటరీగా ఉద్యోగ విరమణ చేసిన సందర్భముగా సెక్రెటరీ దంపతులను సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు.

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 02 బిక్కవోలు మండలం బలభద్రపురం శ్రీ దేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండప%శీ%లో గ్రేడ్ - 1 పంచాయితీ సెక్రటరీగా ఉద్యోగ విరమణ చేసిన సందర్భముగా కర్రి సంజీవరెడ్డి దంపతులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, మరియు అధికారులు, బిక్కవోలు మండల కూటమి నాయకులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, అధికారులు, బలభద్రపురం గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరెంట్ షాక్ ఘటనలో గాయపడ్డ వెంకటరమణ ను ఆదుకోవాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో గాయపడ్డ వెంకట రమణ ను ఆదుకోవాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయం కి వెళ్లి ఆయనను గాయపడ్డ జాబితాలో చేర్చాలని ఎమ్మెల్యే అధికారులను కోరడం జరిగింది.ఈ ప్రమాదం లో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.




వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) ఉప్పల్ రింగ్ రోడ్డులో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గం మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అసమర్ధ పాలనలో కాలేశ్వరం పైన కుట్ర చేస్తోందికాళేశ్వరం అంటే 3 బ్యారేజ్ లు15 రిజర్వాయర్లు 21పంప్ హౌస్ లు 203 కిలోమీటర్ల సొరంగం1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్141 %వీజ% ల స్టోరేజ్ ఇంత పెద్ద ప్రాజెక్టు లో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా.? రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కడివి?కాలేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదు అది అందులో ఒక భాగం కాలేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్ర కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుంది కాలేశ్వరాన్ని సిబిఐ కి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే అక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే - ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐ కి కాలేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుంది కాలేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనడానికి సిగ్గుండాలి మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుంది అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటం లేదు.?అసెంబ్లీలో మేము అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐ కి



అప్పచెప్పారు

ఘోష్ కమిషన్ కూడా చెప్పింది రిపేర్ చేయాలి అని ఒక్క బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత ఓకే అని కదా అర్థం తెలంగాణ తెచ్చుకుందే నీళ్ల కోసం ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలుస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుంది నాడు కేసిఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు బస్తాలు మోసుకుపోతుండు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్ ను కాపాడేందుకు అందరం కలిసి పోరాడుదాము

**- తన సేవాభావం,త్యాగ నిరతి ద్వారా ప్రజల్లో నిత్య చిరంజీవిగా మిగిలిన బన్సీ లాల్ వ్యాస్**

**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం) ఘట్కేసర్ లోని గురుకుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బన్సిలాల్ వ్యాస్ 69 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన హెూమం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజ ఉన్నతి కొరకు తనను తాను త్యజించి వారే నిత్య చిరంజీవిగా నిలిచిపోతారు అదే విధంగా వ్యాస్ గురుకుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి వందలాది ఎకరాలను దానం చేసిన గొప్ప వ్యక్తి భారత స్వాతంత్రోద్యమ సమయంలో గొప్ప పోరాటాన్ని ప్రదర్శించి జైలుకు వెళ్ళిన యోధుడు వ్యాస్ జీ స్వాతంత్ర్యానికి పూర్వమే 1942 లో 25 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి ఘట్కేసర్ లో నెలకొల్పిన గురుకుల్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన అనేక మంది నేడు సమాజంలో చట్ట సభసభ్యులుగా ఉన్నతాధికారులుగా వ్యాపారస్తులుగా తమదైన శైలిలో రాణిస్తున్నారు నేటి హైదరాబాద్ గుండె కాయ వంటి శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లో వందలాది ఎకరాల భూములు వేలాది కోట్ల విలువను కలిగి ఉన్నాయి కానీ ఆ విలువైన భూములు



నేడు భూ భాకసురుల చేతిలో చిక్కుకొని పోయాయి బన్సిలాల్ వ్యాస్ సంకల్పం పేద ప్రజల విద్యా వ్యాప్తికి ఏర్పాటు చేసిన గురుకుల్ విద్యా సంస్థ భవిష్యత్ నేడు అంధకారంలోకి నెట్టి వేయబడ్డాయి గురుకుల్ ట్రస్ట్ గత వైభవాన్ని పునరుద్ధరణ కొరకు సమాజంలో రాజకీయాలకు అతీతంగా అందరూ ముందుకు రావాలి ప్రభుత్వం ఈ విద్యా సంస్థ మౌలిక సదుపాయాలు కల్పన కొరకు యుద్ధ ప్రతిపాదికన నిధులు మంజూరు చేయాలి బన్సిలాల్ వ్యాస్ స్థాపించిన విద్యా సంస్థ ద్వారా విద్యనభ్యసించిన నేను తప్పక ఈ విద్యా సంస్థ మనుగడ కొరకు తప్పక నా వంతు కృషి చేస్తాను... ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం చెర్మన్ రాంరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి పెద్దలు విశ్రాంత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# లంగర్ హౌస్ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ మండపం వద్ద అన్న ప్రసాదం...

గండిపేట్, సెప్టెంబర్ 2 (నిజం చెపుతాం): భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ లోయర్ ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ మండపం వద్ద గణనాథునికి ప్రత్యేక పూజలతో పాటు అన్న ప్రసాదం నిర్వహించారు. గణేష్ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో మంగళవారం రాత్రి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రముఖులకు మండప నిర్వాహకులు సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించి విగ్నేశ్వరుని ఫోటో బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# పోణకా కనకమ్మకు భారతరత్న 2026 బిరుదును ఇవ్వాలి



**- దువ్వూరి రామిరెడ్డి విజ్ఞాన సమితి, పొణకా కనకమ్మ ఆశయ సాధన సమితి విజ్ఞప్తి**

సోమాజిగూడ, సెప్టెంబర్ 2(నిజం చెప్తాం): 100 సంవత్సరాల క్రితమే తమ కుటుంబ యావదాస్తిని సమాజం కోసం దానం చేసిన నెల్లూరు పొణకా కనకమ్మ భారతదేశ భవితవ్యం కోసం ఆలోచించిన సంఘసంస్కర్తలలో ఒకరని వారికి భారతరత్న 2026 కేటాయించాలని తిరుపతి,ఎస్ వి యూనివర్సిటీ మాజీ కమిటీ సభ్యులు సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు.సోమాజిగూడ, ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొణకా కనకమ్మ 134వ జయంతి, కవి కోకిల దువ్వూరు రామిరెడ్డి 130వ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ప్రముఖులకు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి, ప్రపంచ రెడ్డి సంఘం అధ్యక్షులు హెచ్ ఎన్ మంజునాథ రెడ్డి, ఇతర కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ అవార్డుల ప్రధానం డిసెంబర్ మాసంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వంద సంవత్సరాల క్రితమే బాలికలకు చదువు ఎంత ముఖ్యమో గమనించిన పొణకా కనకమ్మ తమ యావదాస్తిని దాదాపు 2,500 కోట్ల రూపాయలను దానం చేయగా తాము శ్రీ కస్తూరి దేవి మహిళ సెంట్రల్ యూనివర్సిటీ నెల్లూరు లో బాలికల కొరకు ఎల్కేజీ టు పీజీ ఉచిత విద్య ఏర్పాటు కొరకు ఆ ఆస్తిని కేటాయించవలసిందిగా భారత రాష్ట్రపతి కి నివేదన పంపడం జరిగింది అని అన్నారు. బాలికలకు చదువు ఎంత ముఖ్యమో అప్పుడే గమనించి కృషి చేసిన పొణకా కనకమ్మ కచ్చితంగా సంఘసంస్కర్తలకు వస్తారు అని అప్పటి ఆమె కృషిని గుర్తించి వారికి భారతరత్న ఇవ్వాలి అనే తమ విజ్ఞప్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి సిఫార్సు చేయడం హర్షించదగిన విషయము అన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర నాథ్ రెడ్డి కన్వీనర్, వన్నల శ్రీరాములు మాజీ ఎమ్మెల్యే, కొండ లక్ష్మి కాంత రెడ్డి అధ్యక్షులు, పల్లిపాడు గణేశం దయాకర్ రెడ్డి పల్లిపాడు గాంధీ ఆశ్రమం నిర్వాహకులు, హెచ్ ఎన్ మంజునాథ రెడ్డి రెడ్డి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ అనేది భారత రాజ్యాంగం ఇచ్చిన శాశ్వత హక్కు



**- ఏ పార్టీ నాయకుడు మా రిజర్వేషన్ జోలికి వస్తే ఊరుకునేది లేదు**

**- లంబాడి హక్కుల పోరాట సమితి**

సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలురుపాడు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో గుగులోత్ రాంబాబు లంబాడీ హక్కుల పోరాట సమితి యువజన అధ్యక్షుడు మాట్లాడుతూ లంబాడీలపై అనుచిత వాక్యాలు చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మరియు మాజీ ఎంపీ సోయం బాబురావులపై కాంగ్రెస్ అధిష్టానం వీరిద్దరిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి మరియు రిజర్వేషన్ అనేవి డాక్టర్స్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మాకు ఇచ్చిన శాశ్వత హక్కు మా రిజర్వేషన్ విషయంలో ఏ పార్టీ అయినా ఏ పార్టీ నాయకుడు ఆయన మా జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించడం జరిగింది స్వయం బాబురావు తెల్ల%శీ% వెంకటరావు లంబాడి బంజారా సుగాలి జాతులపై విషయం చిమ్ముతా ఉంటే కాంగ్రెస్ అధిష్టానం నోరు మెదపడం లేదు రేపు చంద్రుగొండ మండలంలో జరిగే రేవంత్ రెడ్డి సభ స్థలంపై వీరిద్దరిని అనుచిత వ్యాఖ్యలపై వీరిని కాంగ్రెస్ పార్టీ యొక్క సభ్యత్వం మరియు శాసనసభ సభ్యత్వం తొలగించే విధంగా గిరిజన లంబాడి జాతికి ఖచ్చితమైన భరోసా ఇవ్వాలి లేనియెడల సభ ప్రాంగణంలో తెల్ల వెంకట్రావు సోయంబాబు రావు నువ్వు పార్టీలో అతీతంగా లంబాడి ప్రజలు నాయకులు అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించడం జరిగింది మా జాతి హక్కులను ఎవరైనా కాల రాస్తే వాళ్ళను బొందలు పెడతాం మా గిరిజన బిడ్డలకు ఎవరైనా అడ్డు వస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్ స్వయంబాబు రావు తెల్లం వెంకట్రావు రేపటి రోజున మీకు రాజకీయ పుట్టగతులు ఉండవు గుర్తుంచుకోండి ఈ సమావేశంలో పాల్గొన్న వ్యక్తులు బానోతు గణేష్,బోడ నాగేశ్వరావు,ధారావత్ వీరు,బోడ రవి,సపవత్ వీరు, వంకుదోత్ బోడ,తదితరులు పాల్గొన్నారు

# ఎం.పీ.కాలనీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**- పాల్గొని, ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకటరావు**

భద్రాచలం సెప్టెంబర్ 2(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని ఎంపీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ మహాగణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా స్వామివారి మండపం వద్ద మంగళవారం నాడు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ సభ్యులు డాక్టర్ తెల్ల వెంకటరావు, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. 2011 సంవత్సరం నుండి ఎంపీ కాలనీ యూత్ సభ్యులు విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రిమహోత్సవములను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా భద్రాచలం మండల రెవెన్యూ అధికారి ధనియాల వెంకటేశ్వరరావు, పరిమి శ్రీనివాసరావు, (కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు), నక్కాప్రసాద్ (నందిని రెసిడెన్సి), మరియు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, (కాంగ్రెస్ పార్టీ నాయకులు) మరియుఎం.పీ.కాలనీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం ప్రకృతి సంరక్షణకు మనదైన ఘట్టం




కోదాడ, సెప్టెంబర్ 02( నిజం చెపుతాం) జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వనమహోత్సవం ద్వారా పర్యావరణాన్ని సంరక్షించుకోవడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.అలాగే ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పచ్చదనం పెంపొందించడంలో తమ వంతు పాత్రను పోషించారు.

# ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి



**- బ్లూ బీమ్ యూత్ గణేశుడిని దర్శించుకున్న అధికారులు నాయకులు...**

తలమడుగు సెప్టెంబర్ 02( నిజం చెపుతాం ప్రతినిధి ): అవంచనీయ సంఘటనలు జరగకుండా సంతోషంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని ఎస్సై రాధిక అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని మంగళవారం అధికారులు నాయకులు దర్శించుకోవడం జరిగింది. ఉదయం తలమడుగు ఎస్ఐ రాధిక, మధ్యాహ్న సమయంలో బిఆర్ఎస్వి జిల్లా నాయకులు దేవాపూర్ మాజీ సర్పంచ్ అబ్దుల్లా సాయంకాలం మండల తహసిల్దార్ రాజ్ మోహన్ ఎంపీడీవో శంకర్ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిడుగు అభిరాం రెడ్డి లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని బ్లూ బీమ్ యూత్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానం చేయడం జరిగింది మండల అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా నిమర్జన వేడుకలు జరుపుకోవాలని అని కోరారు నిమర్జనానికి కావలసిన ఏర్పాట్లు అన్ని చేస్తున్నామని సూచించారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ రూపేష్ అశోక్ సందీప్ ప్రవీణ్ రాజు జైపాల్ శివమణి సంతోష్ వినయ్ తరుణ్ తదితరులు ఉన్నారు.

# కోదాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



కోదాడ, సెప్టెంబర్ 02 ( నిజం చెపుతాం ) నీటిపారుదల శాఖ అధికారులకు మౌలిక సదుపాయాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.కోదాడ పట్టణంలో 54.03 కోట్ల రూపాయలతో రాజీవ్ నగర్ రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు,5.10 కోట్ల రూపాయలతో నిర్మించే నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ డివిజన్ 4 సమీకృత కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి శంకుస్థాపన చేశారు.కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో 2.29 లక్షల ఎకరాలకు సాగునీరును పర్యవేక్షించే అధికారుల కు కార్యాలయం నాలుగు అంతస్తులతో పన్నెండు వేల చదరపు అడుగుల్లో నిర్మించడం జరుగుతుందని, వచ్చే జూన్ నాటికి. నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాంతినగర్ లో ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం జరిగిందని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పంప్ హౌస్, పైపులు, భవనం శిథిలావస్థకు చేరాయని, అదే విధంగా గత ఆగస్టు 31, సెప్టెంబర్ 2 న పాలేరు వాగు నుండి వచ్చిన భారీ వరదలకు పూర్తిగా మునిగిపోయి సామాగ్రి పనిచేయకుండా పోయిందని, అందువల్ల భవిష్యత్తులో భారీ వరదలు వచ్చిన తట్టుకునేలా రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను 54.03 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, దీని ద్వారా అనంతగిరి మండలంలో గొండ్రియాల గ్రామంలో 609 ఎకరాలు, కొత్తగూడెంలో 190 ఎకరాలు, బొజ్జగూడంతండాలో 496 ఎకరాలు,శాంతినగర్ లో 585 ఎకరాలు, లకారంలో 231 ఎకరాలు, తిరువన్నారంలో 803 ఎకరాలు మొగలాయి కోటలో 306 ఎకరాలు మొత్తం అనంతగిరి మండలంలో ( 3219 ఎకరాలు )అలాగే కోదాడ మండలంలోని (1781 ఎకరాలు ) చిమ్మిర్యాల గ్రామంలో 750 ఎకరాలు,తమ్మరబండపాలెం 550 ఎకరాలు, నల్లబండగూడెం లో 481 ఎకరాలు , మొత్తం దీని ద్వారా 2138 రైతు కుటుంబాలకి చెందిన 5000 ఎకరాలకు సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు.కోదాడ నియోజకవర్గంలో మోతే మండలంలో సాగునీరు అందించేందుకు త్వరలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి 45000 ఎకరాలకు సాగునీరు అందిస్తామని దానికి ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ అధికారి సి.ఈ రమేష్ బాబుని ఆదేశించారు.తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి ఖరీఫ్, రబీ ఏ సీజన్ అయినా నేటి వరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా కళకళలాడటం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.జిల్లా ఎస్పీ కే నరసింహ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,అధికారులు,సిబ్బంది,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెపల సింగారం గ్రామంలో వల్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి




హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 2 నిజం చెపూతాం న్యూస్ ( రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో నీటిపారుదలశాఖ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నల్లమాంద ఉత్తంకుమార్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసినారు ఇట్టి కార్యక్రమంలో మాట్లాడుతూ వేపల సింగారం పైలట్ గ్రామము తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు వేపల సింగారం నుండి కందిబండ వెళ్లే బీటు రోడ్డుకు 2.31 లక్షలు మరియు 35 లక్షలతో మసీదు దగ్గర నుండి పాత సెంటర్ వరకు 15 లక్షలతో ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు 277 ఇందిరమ్మ ఇండ్లు అందులో 190 ఇండ్లు కట్టడం జరుగుతుంది 256 మందికి ఇందిరమ్మ అప్పయ్య భరోసా కింద 6000 రూపాయలు పంపిణీ జరిగింది స్మశాన వాటికలో 30 లక్షలు సిసి రోడ్లు వేయడం జరిగింది ఇంకా మరిన్ని మరి నిధులు తీసుకొచ్చి ఎక్కడలేని విధంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వేపల సింగారం గ్రామ ప్రజలతో 15 సంవత్సరాల ఆత్మీయ బంధం కలిగి ఉన్నాను కోదాడ నియోజకవర్గంలో ఆ రోజు నుండి ఈ రోజు వరకు నా మీద అభిమానం చూపినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ హుజూర్నగర్ మాజీ ఎంపీపీ గూడుపు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చక్కర వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి మేళ్లచెరువు మాజీ ఎంపీపీ గోపిరెడ్డి కందిబండ మాజీ ఎంపీటీసీ కొండలరావు రెక్కల ఆదినారాయణ రెడ్డి నక్క వేణుగోపాల్ నందిగం పెద్ద వెంకటేశ్వర్లు చక్కర రాంబాబు రెడ్డి వెంకటాచారి చంద్రయ్య ఆర్ అండ్ బి డి ఏ ఈ పంచాయతీరాజ్ శాఖ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సిబ్బంది కందిబండ సింగారంగ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమంలో విజయవంతం చేసినారు

# కోదాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



కోదాడ, సెప్టెంబర్ 02 ( నిజం చెపుతాం ) నీటిపారుదల శాఖ అధికారులకు మౌలిక సదుపాయాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.కోదాడ పట్టణంలో 54.03 కోట్ల రూపాయలతో రాజీవ్ నగర్ రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు,5.10 కోట్ల రూపాయలతో నిర్మించే నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ డివిజన్ 4 సమీకృత కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి శంకుస్థాపన చేశారు.కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో 2.29 లక్షల ఎకరాలకు సాగునీరును పర్యవేక్షించే అధికారుల కు కార్యాలయం నాలుగు అంతస్తులతో పన్నెండు వేల చదరపు అడుగుల్లో నిర్మించడం జరుగుతుందని, వచ్చే జూన్ నాటికి. నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాంతినగర్ లో ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం జరిగిందని, కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పంప్ హౌస్, పైపులు, భవనం శిథిలావస్థకు చేరాయని, అదే విధంగా గత ఆగస్టు 31, సెప్టెంబర్ 2 న పాలేరు వాగు నుండి వచ్చిన భారీ వరదలకు పూర్తిగా మునిగిపోయి సామాగ్రి పనిచేయకుండా పోయిందని, అందువల్ల భవిష్యత్తులో భారీ వరదలు వచ్చిన తట్టుకునేలా రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను 54.03 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, దీని ద్వారా అనంతగిరి మండలంలో గొండ్రియాల గ్రామంలో 609 ఎకరాలు, కొత్తగూడెంలో 190 ఎకరాలు, బొజ్జగూడంతండాలో 496 ఎకరాలు,శాంతినగర్ లో 585 ఎకరాలు, లకారంలో 231 ఎకరాలు, తిరువన్నారంలో 803 ఎకరాలు మొగలాయి కోటలో 306 ఎకరాలు మొత్తం అనంతగిరి మండలంలో ( 3219 ఎకరాలు )అలాగే కోదాడ మండలంలోని (1781 ఎకరాలు ) చిమ్మిర్యాల గ్రామంలో 750 ఎకరాలు,తమ్మరబండపాలెం 550 ఎకరాలు, నల్లబండగూడెం లో 481 ఎకరాలు , మొత్తం దీని ద్వారా 2138 రైతు కుటుంబాలకి చెందిన 5000 ఎకరాలకు సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు.కోదాడ నియోజకవర్గంలో మోతే మండలంలో సాగునీరు అందించేందుకు త్వరలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి 45000 ఎకరాలకు సాగునీరు అందిస్తామని దానికి ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ అధికారి సి.ఈ రమేష్ బాబుని ఆదేశించారు.తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండి ఖరీఫ్, రబీ ఏ సీజన్ అయినా నేటి వరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా కళకళలాడటం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.జిల్లా ఎస్పీ కే నరసింహ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ,మున్సిపల్ కమిషనర్ రమాదేవి,అధికారులు,సిబ్బంది,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహాలక్ష్మి గౌరీ దేవి మహా పూజ

ఇచ్చోడ సెప్టెంబర్ 02,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలో వైభవంగా మహాలక్ష్మీ గౌరీ దేవి ల మహా పూజ మంగళవారం గణపతి నవరాత్రుల సమయంలో 5 వ రోజు రెండున్నర రోజుల పాటు నిర్వహించే మహాలక్ష్మి గౌరీ దేవి లకు మహా నివేదన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో వచ్చే గణేష్ నవరాత్రుల సమయంలో 5 వ రోజు న చక్కటి అలంకరణ తో పందిరి వేసి ఆ మహాలక్ష్మి, గౌరీ దేవి ల ప్రతిమలను నిలిపి వాటికి చక్కటి దీప ధూపనైవేద్యాలతో పూజ చేసి చక్కటి తినుబండారాలు తయారు చేసి మహానివేదన లో ఉంచి,ప్రతి ఇంట్లో సిరులు కురిపించాలని ఆ మహాలక్ష్మి దేవిని ,చక్కటి సౌఖ్యం కలగాలని ఆయురారోగ్యాలు మాంగల్యబలం పెరగాలని ఆ గౌరీ దేవి ని పూజించడం జరుగుతుంది.ఈ మహాలక్ష్మి గౌరీ దేవి ల మహా పూజ యొక్క విశిష్టత అని భక్తులు తెలిపారు.

# నీళ్లిచిన ప్రభుత్వం మీద నిందలా

**- కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ విష ప్రచారం మానుకోవాలీ**

తలమడుగు సెప్టెంబర్ 02 ( నిజం చెపుతాం ప్రతినిధి): రైతులకు ప్రజలకు నీళ్లు అందించిన ప్రభుత్వం మీద నిందలు వెయ్యడం సరి కాదు అని భారస నాయకులు అన్నారు మంగళవారం తలమడుగు మండలంలోని సుంకిడి జాతీయ రహదారి పై బారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ మీద కావలెనే కాంగ్రెస్ పార్టీ విష ప్రచారానికి తెరలిపింది అని ఇది ముమ్మాటికీ కాళేశ్వరం ప్రాజెక్టును పై విష ప్రచారం చేసి ఆ నీటిని బనకచర్ల వంటి ప్రాజెక్టులకు దోచిపెట్టేందుకు గురు శిష్యులు కలిసి ఆడుతున్న నాటకం ఈ కాంగ్రెస్ ను ఆరు దశాబ్దాలు చూసింది తెలంగాణ వీరికి నీళ్లు ఇవ్వడం చేతకాదు కరెంటు ఇవ్వడం చేతకాదు కనీసం ఎరువులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యపు పార్టీ కాంగ్రెస్ అని ఇప్పటికే వ్యవసాయం నుండి ఐటి వరకు అన్ని రంగాల్లో తెలంగాణను



భ్రష్టుపట్టించింది కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు ఈ కార్యక్రమంలో బారస పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్ నియోజకవర్గ అధికారక ప్రతినిధి మోట్టే కిరణ్ కుమార్ యువ నాయకుడు అభిరామం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎగ్గిడి ప్రకాశ్,సుదర్శన్ రెడ్డి,ఆశన్న యాదవ్ ప్రకాష్ రెడ్డి నిట్టడి గంగాధర్ రవికాంత్ యాదవ్ ఎలుగు ప్రేమేందర్ శ్రీనివాస్, పొచ్చన్న నర్సింలు రాంకిషన్ సతీష్ రెడ్డి గజానంద ప్రమోద్ చందు అజయ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి గౌరీ దేవి మహా పూజ





ఇచ్చోడ సెప్టెంబర్ 02,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలో వైభవంగా మహాలక్ష్మి గౌరీ దేవి ల మహా పూజ మంగళవారం గణపతి నవరాత్రుల సమయంలో 5 వ రోజు రెండున్నర రోజుల పాటు నిర్వహించే మహాలక్ష్మి గౌరీ దేవి లకు మహా నివేదన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో వచ్చే గణేష్ నవరాత్రుల సమయంలో 5 వ రోజు న చక్కటి అలంకరణ తో పందిరి వేసి ఆ మహాలక్ష్మి, గౌరీ దేవి ల ప్రతిమలను నిలిపి వాటికి చక్కటి దీప ధూపనైవేద్యాలతో పూజ చేసి చక్కటి తినుబండారాలు తయారు చేసి మహానివేదన లో ఉంచి,ప్రతి ఇంట్లో సిరులు కురిపించాలని ఆ మహాలక్ష్మి దేవిని ,చక్కటి సౌఖ్యం కలగాలని ఆయురారోగ్యాలు మాంగల్యబలం పెరగాలని ఆ గౌరీ దేవి ని పూజించడం జరుగుతుంది.ఈ మహాలక్ష్మి గౌరీ దేవి ల మహా పూజ యొక్క విశిష్టత అని భక్తులు తెలిపారు.

# కాలేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ విషపు ప్రచారం





**- బిఆర్ఎస్ పార్టీ ఇచ్చోడ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి**

ఇచ్చోడ సెప్టెంబర్ 02,(నిజం చెబుతాం) బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ నిరసన ర్యాలీ కాళేశ్వరం అచ్చ హై కాంగ్రెస్ పార్టీ లుచ్చ హై అనే నినాదంతో దద్దరిల్లిన ఇచ్చోడ మండలం అనంతరం మండల కన్వీనర్ ఏనుగు కృష్ణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కారేశ్వరం ప్రాజెక్టు పై విష ప్రచారం మానేసుకుని నిజాలు ఒప్పుకోవాలి అని అన్నారు.ఏదైతే జస్టిస్ ఘోష్ రిపోర్టు మొత్తం తప్పుల తడక ఉంది నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర నికి ఒక వర ప్రదాయిని అని అన్నారు. మా నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీదా కావాలెనే బురద జల్లడానికే అసెంబ్లీ పెట్టారు కానీ ప్రజలకు వరదల పట్ల ఈ ప్రభుత్వం ఏ మాత్రం బరోసా కల్పించలేదు ముఖ్యంగా రైతులకు నాడు విత్తన కొరత తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే ఇప్పుడు రైతులకు యూరియా సరఫరా చేయలేక చేతులెత్తేసిన అసమర్థ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పితం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సంఘ భవనం లేక చెట్ల కింద నిర్వహించుకున్న కమిటీ

**- త్వరలోనే దివ్యాంగులకు సంఘ భవనం ఏర్పాటు చేయాలి**

నిర్మల్ జిల్లా వికలాంగుల భవనం లేక .స్థానిక మున్సిపల్ ఆఫీసు ముందర మంగళవారం వికలాంగుల జెండా దగ్గర ప్రతి నెల రివ్యూ మీటింగ్ తెలంగాణ దివ్యాంగుల పూర్ణ వాస ఆర్గనైజేషన్ అనుసంధానము మేము సైతం దివ్యాంగుల సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు సట్టి సాయన్న మాట్లాడుతూ వికలాంగులకు సంఘ భవనం లేక చెట్ల కింద మీటింగులు ఏర్పాటు చేయడం చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది తెలంగాణ గవర్నమెంట్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దివ్యాంగులకు ఇచ్చిన మాట రెండు సంవత్సరాలు అయినా ఆరు గ్యారెంటీలలో ఐదు గంటలు అమలు చేశారు కానీ అదే రేవంత్ రెడ్డి దివ్యాంగులకు వచ్చిందే చూపు చూస్తూ పెంచిన 6016 రూపాయలు వెంటనే అమలు చేయాలని ఇప్పటివరకు గత ఎలక్షన్లో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని మేము సైతం దివ్యాంగుల ఫౌండేషన్ నిర్మల్ జిల్లా కోరడం జరిగింది 6000 పెన్షన్ ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చిన మాట



ప్రకారం వెంటనే అమలు చేయగలరని కోరుచున్నాము ఈ యొక్క విషయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించకపోతే ఈ యొక్క జిల్లాల కాకుండా ప్రతి ఒక్క జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని చెప్పేసి నిర్మల్ జిల్లా వికలాంగులు చెప్పారు ఈ యొక్క కార్యక్రమంలో దివ్యాంగులు జిల్లా అధ్యక్షులు తేనుగొండ ముత్యం ఉపాధ్యక్షులు చింతపండు నరసయ్య ప్రధాన కార్యదర్శి కే భగవాన్ సముద్రాల సత్యనారాయణ ఈ భూమేష్ జి వెంకటేష్ చిన్నక్క శివకల నరసవ్వ ఎండి రియాజ్ తదితరులు పాల్గొనడం జరిగినది

# జనసేన ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

నియోజకవర్గ ప్రతినిధి ప్రేమేందర్ సెప్టెంబర్ 02 ( నిజం చెపుతాం ) : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేద ప్రజల అభివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తారని శ్రీ అంజనీపుత్ర సేవా సమితి జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ అనిల్ కుమార్ అన్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జనసేన పార్టీ నాయకులు మరియు శ్రీ అంజనీపుత్ర సేవా సమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో




వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి అక్కడే కేకును కట్ చేసి అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన చేస్తున్న సేవలను ప్రజల వద్దకు తీసుకు వెళ్తూ ప్రజాసేవలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎప్పుడు ఉ ంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అంజనీపుత్ర సేవా సమితి అధ్యక్షులు అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జక్కుల కార్తీక్ అభిమానులు నాయకులు సందీప్ వినయ్ రవితేజ సంతోష్ వివేక్ లోకేష్ రాము రవి ప్రవీణ్ అక్షయ్ కార్తీక్ జానీ తదితరులు పాల్గొన్నారు

# మోడరన్ డిగ్రీ కాలేజీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ మాణిక్యంకు ఆత్మీయ సత్కారం

తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 2..నిజం చెపుతాం న్యూస్.. రాజమండ్రిలో మంగళవారం అమరావతి సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన ఇండస్ట్రియల్ టూర్ నందు రామచంద్రపురం డాక్టర్ లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ స్పోక్ పర్సన్ కిరణ్, సంస్థ ఇంచార్జ్ లోకేశ్వరి సంయుక్తంగా రామచంద్రపురం పట్టణానికి చెందిన డాక్టర్ లయన్ జి. వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి. మాణిక్యంను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాణిక్యంను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు,



అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాంచౌదరి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, మోడరన్ డిగ్రీ కళాశాల సిబ్బంది అభినందించారు.

# నిరసన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**- .బడే భాయ్ చోటే భాయ్ ఏక్ హై కాళేశ్వరం రిపోర్ట్ ఫేక్ హై**

నేరడిగొండ సెప్టెంబర్ 02,(నిజం చెపుతాం) బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం నేరడిగొండ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ శివ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించ నిరసన ర్యాలీ కాళేశ్వరం అచ్చ హై కాంగ్రెస్ పార్టీ లుచ్చ హై అనే నినాదంతో దద్దరిల్లిన నేరడిగొండ మండలం అనంతరం మండల కన్వీనర్ శివ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కారేశ్వరం ప్రాజెక్టు పై విష ప్రచారం మానేసుకుని నిజాలు ఒప్పుకోవాలి అని అన్నారు. ఏదైతే జస్టిస్ ఘోష్ రిపోర్టు మొత్తం తప్పుల తడక ఉంది నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర నికి ఒక వర ప్రదాయిని అని అన్నారు. మా నాయకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీదా కావాలెనే బురద జల్లడానికే అసెంబ్లీ పెట్టారు కానీ ప్రజలకు వరదల పట్ల ఈ ప్రభుత్వం ఏ మాత్రం బరోసా కల్పించలేదు ముఖ్యంగా రైతులకు నాడు విత్తన కొరత తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ ఇప్పుడు రైతులకు యూరియా సరఫరా చేయలేక చేతులెత్తేసిన అసమర్థ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,మాజీ జడ్పీటీసీ డాక్టర్



జహీర్,వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, వి డి సి అధ్యక్షులు రవీందర్ రెడ్డి,అనిల్ అన్న యువ సైన్యం అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ సాబ్లే నానక్ సింగ్,ప్రతాప్ సింగ్,గులాబ్ సింగ్ ఎంపీటీసీ రవీందర్, గోపు అనిల్ యాదవ్,విశాల్, ఆడేళ్ళ, లక్ష్మన్, బబాబులల్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీకాంత్, సాబ్లే సంతోష్,రాజశేఖర్,సర్పంచ్ శ్రీను,విలాస్, పాండు,సర్పంచ్ రాజు యాదవ్, సుజిల్ జాదవ్, ఆడే కైలాష్, బంసి తదితరులు పాల్గొన్నారు.

# దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

**ఎమ్మెల్యే కసిరెడ్డిహనారాయణరెడ్డి...**


మాడ్గుల సెప్టెంబర్ 02(నిజం చెపుతాం):దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల అమలుతో పాటు పలు అభివృద్ధి పథకాలను చేపట్టి తెలంగాణ ఆంధ్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిల్చారని ఆయన సేవలు మర్చిపోలేనివని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కొత్త బ్రాహ్మణపల్లి గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిసి సభ్యులు మాజీ ఎంపీపీ సూదిని రామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, మాడ్గుల మండల మదర్ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# కంప్యూటర్ గది తలుపులు మూసి పనులు

**- కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలకు వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలు**
**- ముడుపులు ముడితేనే పని అంటున్న దరఖాస్తు దారులు**
**- నెలలు గడిచిన ముందుకు కదలని దరఖాస్తులు**
**- రేషన్ కార్డుల జారీ చేయటంలో అలసత్వం**
**- సోషల్ మీడియాలో వైరల్**




నాగారం సెప్టెంబర్ 02. నిజం చెపుతాం ఎన్నో ఏండ్లుగా నూతన రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం చేపట్టిన ఉచిత రేషన్ కార్డుల పంపిణీ చేపట్టి పేద ప్రజల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటానిరంతర రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగిస్తుండగా సూర్యాపేట జిల్లా నాగారం మండలం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు ఈ పథకాన్ని నీరుగారుస్తున్నారు.నూతన రేషన్ కార్డు కొరకై దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు తమకు నూతన రేషన్ కార్డు మంజూరు కాలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంజూరు కానీ రేషన్ కార్డు దరఖాస్తు దారులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లగా ఎన్ని సార్లు వెళ్ళిన రేషన్ కార్డు ప్రక్రియ చేపట్టే అధికారిని తలుపులు ఎప్పుడూ వేసే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం రోజున నాగారం గ్రామానికి చెందిన రేషన్ కార్డు దరఖాస్తు దారుడు తహసిల్దార్ కార్యాలయానికి 12.45 నిమిషాలకు తహసిల్దార్ కార్యాలయానికి




వెళ్లగా మూసి ఉన్న తలుపులు దర్శనమిచ్చాయని బాధితుడు వాపోయాడు.కాసేపు వేచి ఉండి అధికారులను రేషన్ కార్డు విషయమై తలుపులు తీయమని ప్రశ్నించగా దరఖాస్తుదారునిపై అధికారులు దురుసుగా మాట్లాడుతూ కలెక్టర్ కి చెప్పుకోండి మాకేం భయం అంటూ దరఖాస్తుదారుని పై విరుచుకుపడడంతో ఏమిచేయాలో తోచక దరఖాస్తుదారుడు న్యాయం చేయాలని పత్రికలను ఆశ్రయించారు.అనంతరం తనకు జరిగిన విషయం వివిధ గ్రామాల మాధ్యమాల గ్రూపు లలో(సోషల్ మీడియాలో)వైరల్ చేశాడు.ఇప్పటికైన తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని అన్నారు కుల,ఆదాయ,కుటుంబ నిర్ధారణ ధృవీకరణ పత్రాలకు పైసా వసూల్లుల,ఆదాయ,కుటుంబ నిర్ధారణ ధృవీకరణ పత్రాలకు పైసా వసూల్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నెలలు గడుస్తున్న దరఖాస్తులు ముందుకు కదలడం లేదనిపైసా ఇస్తేనే పని చేస్తున్నారని లేదంటే దరఖాస్తులు పక్కకు పడాల్సిందే అని ఆరోపణలు ఉన్నాయి.గతంలో కూడా ఇదే కార్యాలయంలో గణాంకాల అధికారి కుటుంబ,జనన,మరణ ధృవీకరణ పత్రాల జారీ చేయడంలో ప్రజల నుండి పలు ఆరోపణలు రావడంతో రాజస్వ మండల అధికారి కార్యాలయానికి బదిలీ చేశారు.అయిన కూడా నాగారం తహసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు మారడం లేదని ప్రజలు,దరఖాస్తుదారులు ఆరోపిస్తున్నారు